

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా. అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 286 గురువారం 15 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



సౌదీలో దాడులు

వెంటనే ఆపాలి

- ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు'
- భారతీయులకు కేంద్రం అడ్వైజరీ
- హూతీ తిరుగుబాటు దారులు సౌదీలోని పౌర మౌలిక సదుపాయాలపై చేస్తున్న దాడుల్ని భారత్ ఖండించింది
- అక్కడి భారతీయులకు ఎంఈఏ కీలక మార్గదర్శకాలు జారీ



చైనాతో సంబంధాలు సాధారణ స్థితికి రావాలంటే వాస్తవాధీన రేఖ స్థిరంగా ఉండాలి

- సరిహద్దుల్లో ఎటువంటి అశాంతి చెలరేగినా దానికి పర్యవసానాలు ఉంటాయి
- విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టం
- రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడుల విస్తరణ సరిహద్దు వద్ద శాంతితోనే ముడిపడి ఉన్నాయి

మోగిన ఎన్నికల నగారా



28న కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, నగరపంచాయతీలకు పోలింగ్

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఈమేరకు షెడ్యూల్ విడుదల

రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినట్లు ప్రకటించారు.

అమరావతి

రాష్ట్రంలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల సమరం రానే వచ్చింది. స్థానిక సమరానికి సంబంధించిన పూర్తి ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా విడుదల చేశారు. ఈ రోజు నుంచే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై, డిసెంబరు 2వ తేదీ వరకు సుదీర్ఘంగా కొనసాగనుంది. 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయ తీలతో పాటు ఎంపీటీసీ, జడ్పీటీసీ, మూడు విడతలుగా పంచాయతీ ఎన్నికలకు ముహూర్తం ఖరారైంది. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినట్లు ప్రకటించారు. - మిగతా3లో

జంతర్‌మంతర్ భారత ప్రజలది

- సీజేపీ నేతల కస్టడీపై విపక్షాలు ఫైర్
- సీజేపీ కార్యకర్తల జైలుకు పంపడంపై విపక్షాలు ఆగ్రహం
- యువతను జైలుకు పంపడం పిరికిపంద చర్యగా అభివర్ణించాయి.





విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు.
అంతరాలయంలో పూజల అనంతరం అర్చకులు రాష్ట్రపతికి వేదాశీర్వచనం
ఆలయ అధికారులు పట్టువస్త్రాలు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.
సరస్ మేళాలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
వైభవంగా శరన్నవరాత్రి మహోత్సవాలు



ఢిల్లీలో అక్టోబర్ 16న 'తిరంగా' నిరసన..

- కొత్త ఆందోళనకు అభిజీత్ దీప్కే పిలుపు..
- సాయంత్రం 5 గంటలకు సెంట్రల్ పార్క్‌లో కార్యక్రమం
- నిరసనకు 'లెహ్రా దో తిరంగా' పేరు..
- సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాల అరెస్టుకు నిరసనగా కార్యక్రమం
- అజింక్య షిండే వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల
- స్థానికంగా తిరంగా మార్చ్‌లు నిర్వహించాలని దీప్కే పిలుపు

2,721 ఉపాధ్యాయ పోస్టులతో

నోటిఫికేషన్ విడుదల



ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం మరో అవకాశం

2,721 పోస్టులతో డీఎస్సీ-2026 ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసింది.

అమరావతి

ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. 2,721 పోస్టులతో డీఎస్సీ-2026 ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసినట్లు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇందులో 350 ప్రత్యేక విద్య పోస్టులు ఉన్నాయని ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకూ మెరుగైన విద్య, వ్యక్తిగత శ్రద్ధ అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. దరఖాస్తుల స్వీకరణ ఆన్‌లైన్‌లోనే ఉంటుందని కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహిస్తామని లోకేశ్? వెల్లడించారు. డీఎస్సీ - మిగతా3లో



దేశ సాంస్కృతిక వారసత్వానికి అంతర్జాతీయంగా గుర్తింపు పెరుగుతోంది

- అక్టోబర్ 14 నుంచి 16 వరకు దిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరుగుతున్న 'బృహత్తర భారత్
- ప్రపంచవ్యాప్తంగా భారతదేశ సాంస్కృతిక సంబంధాలపై అంతర్జాతీయ సదస్సు'ను ఉద్దేశించి పంపిన సందేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

స్థానిక ఎన్నికల్లో పోటీపై టీడీపీ, జనసేన

చర్చలు సఫలం

- 2 రోజుల్లో జాబితా
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై సీఎం చంద్రబాబుతో జనసేన నేతల సమావేశం
- ఎన్నికల్లో పోటీపై టీడీపీ, జనసేన చర్చలు సఫలమయ్యాయని ఎమ్మెల్యే బొలిశెట్టి తెలిపారు.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిగానే పోటీ చేస్తున్నాం
- బలంగా ఉన్నచోట గెలవాలని చంద్రబాబు చెప్పారు



అమరావతి

స్థానిక ఎన్నికల్లో కూటమి సీట్ల సర్దుబాటు పంచాయితీకి తెరపడిం ది. మేయర్ పీఠాల దగ్గర మొదలైన చర్చలు అభ్యర్థుల ప్రకటన దిశగా చేరాయి. సీట్ల కోసం కొట్టుకుంటున్నారన్న సంకేతాలు ఇవ్వకుండా ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా కూటమి పార్టీల నేతలు సర్దుబాటు చేసుకున్నారు. సీఎం చంద్రబాబుతో జనసేన నేతల సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా చంద్రబాబుకు జనసేన నేతలు ధన్యవాదాలు తెలిపారు. భేటీ - మిగతా3లో

మోగిన ఎన్నికల నగారా

-మొదటిపేజీ తరువాయి

పురపాలక (మున్సిపల్) ఎన్నికల షెడ్యూల్ : రాష్ట్రంలోని 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాల్టీలు, 10 నగర పంచాయతీలకు అక్టోబరు 28న పోలింగ్ నిర్వహించనున్నారు.
నామినేషన్ల దాఖలుకు తుది గడువు: అక్టోబరు 18
నామినేషన్ల పరిశీలన: అక్టోబరు 19
నామినేషన్ల ఉపసంహరణ: అక్టోబరు 21
పోలింగ్ తేదీ: అక్టోబరు 28
ఫలితాలు: అక్టోబరు 30
ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ : పరిషత్ పోరుకు సంబంధించి ఈ నెల 19వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. నవంబరు 3న పోలింగ్, 5న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.
ఎన్నికల నోటిఫికేషన్: అక్టోబరు 19
నామినేషన్ల దాఖలుకు తుది గడువు: అక్టోబరు 23
నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు: అక్టోబరు 27
పోలింగ్ తేదీ: నవంబరు 3
ఫలితాల వెల్లడి: నవంబరు 5
శాశ్వతశ్రీ దీశీఎఅ జుశ్రీవషిఅశీఅం 2026
మూడు విడతల్లో పంచాయతీల సమరం : గ్రామ పంచాయతీలకు 3 విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. నవంబరు 26, 29, డిసెంబరు 2వ తేదీల్లో పోలింగ్ నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు.
మొదటి విడత :
నోటిఫికేషన్: నవంబరు 13
నామినేషన్ల దాఖలుకు తుది గడువు: నవంబరు 17
నామినేషన్ల ఉపసంహరణ గడువు: నవంబరు 21
పోలింగ్ తేదీ: నవంబరు 26
రెండో విడత :
నోటిఫికేషన్: నవంబరు 18
నామినేషన్ల దాఖలుకు తుది గడువు: నవంబరు 20
నామినేషన్ల ఉపసంహరణ గడువు: నవంబరు 24
పోలింగ్ తేదీ: నవంబరు 29
మూడవ విడత :
నోటిఫికేషన్: నవంబరు 19
నామినేషన్ల దాఖలుకు తుది గడువు: నవంబరు 23
నామినేషన్ల ఉపసంహరణ గడువు: నవంబరు 27
పోలింగ్ తేదీ: డిసెంబరు 2
మొత్తంగా ఈ రోజు నుంచి డిసెంబరు 2వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ఉండనుంది. షెడ్యూల్ విడుదల కావడంతో ప్రధాన రాజకీయ పార్టీలు అప్రమత్తమయ్యాయి. అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలపై కసరత్తులు చేస్తున్నాయి.

పులివెందుల వైసీపీ అభ్యర్థి వైఎస్ ప్రమీల

కడప : ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల నగారా మోగిన వేళ, రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. తన సొంత అడ్డా పులివెందులకు అభ్యర్థిని ఖరారు చేశారు. పులివెందుల మున్సిపల్ చైర్‌పర్సన్ వైయస్ఆర్‌సీపీ అభ్యర్థిగా వైఎస్ మనోహర్ రెడ్డి సతీమణి వైఎస్ ప్రమీలమ్మ పేరును జగన్ అధికారికంగా ప్రకటించారు. ఈ సారి కుటుంబసభ్యులకు కాకుండా బయట వారికి చాన్సిస్తారని ప్రచారం జరిగినా.. అలాంటి ధైర్యం చేయలేకపోయారు.మనోహర్ రెడ్డి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి సోదరుడు మనోహర్ రెడ్డి.. జగన్‌కు బాబాయ్ వరుసవుతారు. అటు జగన్ సతీమణి వైఎస్ భారతిరెడ్డి వైపు నుంచి కూడా వీరికి బలమైన కుటుంబ బాంధవ్యాలు ఉన్నాయి. దాదాపు మూడు దశాబ్దాలుగా పులివెందుల స్థానిక రాజకీయాలు, గ్రామీణ పంచాయతీల నుంచి మున్సిపాలిటీ వరకు అంతా మనోహర్ రెడ్డి కనుసన్నల్లోనే నడిచేది. వైఎస్సార్ హయాం నుంచే స్థానిక సంస్థల పెత్తనాన్ని గుత్తాధిపత్యంగా నడిపిస్తున్న ఆయన.. జగన్ కేంప్ కార్యాలయం, భారతి వ్యవహారాల్లోనూ తెరవెనుక కీలక చక్రం తిప్పుతూ వచ్చారు.పులివెందుల పురపాలక సంఘం చరిత్రను తిరగేస్తే.. ఈ దంపతుల చేతుల్లోనే స్థానిక అధికారం దశాబ్దాలుగా బందీ అయిందన్నది బహిరంగ రహస్యం. గతంలోనూ వైఎస్ ప్రమీలమ్మ పులివెందుల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా వ్యవహరించారు. భర్త మనోహర్ రెడ్డి చక్రం తిప్పుతుంటే, భార్య ప్రమీలమ్మ చైర్‌పర్సన్ కుర్చీలో కూర్చుని నామమాత్రపు పాలన సాగించేవారు. మున్సిపాలిటీలో పనుల కేటాయింపులు, స్థానిక కాంట్రాక్టులు, వార్డుల నిర్వహణ అన్నీ వీరి కనుసన్నల్లోనే సాగాయి . పులివెందుల మున్సిపాలిటీలో నిజమైన ప్రజాస్వామిక



ప్రాతినిధ్యం గానీ, కొత్త నాయకత్వానికి అవకాశం గానీ దక్కలేదు. పార్టీలో ఏళ్ల తరబడి జెండాలు మోసి, కేసులు ఎదుర్కొన్న సామాన్య కిందిస్థాయి కార్యకర్తలకు ఎప్పుడూ కార్పొరేటర్ లేదా వార్డు మెంబర్ టికెట్లే మిగిలాయి తప్ప.. కీలకమైన చైర్‌పర్సన్ కుర్చీ మాత్రం మళ్లీ తిరిగి ప్రమీలమ్మ ముంగిట్లోనే వాలింది.కడప ఎంపీగా అవినాష్ రెడ్డి, అసెంబ్లీలో జగన్, ఇప్పుడు మున్సిపాలిటీలో బాబాయ్ భార్య ప్రమీలమ్మ.. ఇలా స్థానిక నుంచి పార్లమెంట్ దాకా అధికారం అంతా నాలుగు గోడల మధ్యే ఉండాలన్న జగన్ ఆధిపత్య మనస్తత్వాన్ని ఈ నిర్ణయం ప్రతిబింబిస్తోంది. గత సార్వత్రిక ఎన్నికల్లో పులివెందులలోనే మెజారిటీ గణనీయంగా తగ్గిపోయి సొంత గడ్డపైనే పట్టు సడలిన సంకేతాలు కనిపించినప్పటికీ.. జగన్ మాత్రం కనీస మార్పునకు సిద్ధపడలేదు.ఈ సారి ప్రత్యక్ష ఎన్నిక కావడంతో .. టీడీపీ బలమైన మహిళా అభ్యర్థిని నిలిపే అవకాశం ఉంది.

విశాఖ మేయర్ పీఠంపై తెరపైకి బాలయ్య కూతురి పేరు

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో విశాఖపట్నం మేయర్ పదవికి ప్రత్యేక గుర్తింపు ఉంది. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నగర ప్రాధాన్యం, భారీ బడ్జెట్ కారణంగా ఈ పదవిని దక్కించుకోవాలని రాజకీయ నాయకులు ఆసక్తి చూపుతుంటారు. తాజాగా మేయర్ పదవికి మహిళా రిజర్వేషన్ ఖరారైనట్లు ప్రచారం జరగడంతో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. అధికార కూటమితో పాటు వైఎస్సార్‌సీపీ కూడా బలమైన అభ్యర్థుల కోసం అన్వేషిస్తున్నట్లు చర్చ సాగుతోంది. ముఖ్యంగా టీడీపీకి చెందిన ప్రముఖ కుటుంబాల మహిళల పేర్లు తెరపైకి రావడం ఆసక్తిని పెంచుతోంది.విశాఖ మేయర్ పదవి మరోసారి మహిళకు దక్కనుండటంతో మహిళా నాయకుల మధ్య పోటీ పెరిగే అవకాశం కనిపిస్తోంది. 2021లో జరిగిన మేయర్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున బీసీ వర్గానికి చెందిన గొలగాని హరి వెంకట కుమారి బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు కూడా మహిళా అభ్యర్థికే అవకాశం ఉండటంతో పార్టీలు సామాజిక సమీకరణాలు, రాజకీయ బలాబలాలను పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది.
ఈ క్రమంలో నందమూరి తేజస్విని పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఆమె సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రెండో కుమార్తె. విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ సతీమణి కూడా. రాజకీయంగా ప్రభావం ఉన్న కుటుంబానికి చెందిన ఆమెను మేయర్ అభ్యర్థిగా నిలబెట్టవచ్చనే ప్రచారం సాగుతోంది. గతంలో భీమిలి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2029 ఎన్నికల్లో పోటీ చేస్తారనే ఊహాగానాలు కూడా వినిపించాయి. అయితే మేయర్ పదవికి పోటీ చేసే విషయంలో ఆమె ఆసక్తి, పార్టీ నిర్ణయం ఏమిటన్నది ఇంకా స్పష్టతకు రాలేదు. ఆమె పేరు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చకు పరిమితమైంది.మరోవైపు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ సతీమణి లావణ్య పేరు కూడా వినిపిస్తోంది. ఆమెకు అవకాశం దక్కుతుందా అన్నది ఆసక్తికరంగా మారింది. విశాఖ టీడీపీ అధ్యక్షుడు పట్టాభిరాం సతీమణి పేరును కూడా కొందరు ప్రస్తావిస్తున్నారు. జనసేన నుంచి పెద్దిశెట్టి ఉషశ్రీ, ఉత్తర నియోజకవర్గానికి చెందిన ఉషా కిరణ్ పేర్లు చర్చలో ఉన్నాయి. బీజేపీ నుంచి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కుటుంబానికి చెందిన మహిళ పోటీ చేస్తారా అన్నది కూడా రాజకీయ వర్గాల్లో ఆసక్తిని కలిగిస్తోంది.వైఎస్సార్‌సీపీ తరఫున మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి బొత్స ఝాన్సీ పేరు వినిపిస్తున్నప్పటికీ, ఆమె పోటీపై స్పష్టత లేదు. పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి పేరు కూడా ప్రచారంలో ఉంది. మాజీ ఎమ్మెల్యేల కుటుంబాల నుంచి కొత్త అభ్యర్థులు తెరపైకి వచ్చే అవకాశాలనూ కొట్టిపారేయలేం.మొత్తంగా విశాఖ మేయర్ పీఠం కోసం ప్రధాన పార్టీల్లో ఇప్పటి నుంచే కసరత్తు మొదలైనట్లు కనిపిస్తోంది. అయితే ప్రచారంలో ఉన్న పేర్లలో ఎవరికి పార్టీలు అవకాశం కల్పిస్తాయన్నది అధికారిక ప్రకటనల తర్వాతే తేలనుంది. సామాజిక సమీకరణాలు, రాజకీయ పలుకుబడి, స్థానిక నాయకుల మద్దతు ఈ ఎంపికలో కీలకంగా మారే అవకాశం



ఉంది.

ధర్మానకు శీల పరీక్ష.. !

శ్రీకాకుళం : ఉత్తరాంధ్ర జిల్లాల్లోని కీలకమైన శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వైసిపి ఏ విధంగా ముందుకు సాగుతుంది?. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ విధంగా ఫలితాన్ని తెచ్చుకుంటుంది? అనేది ఆసక్తిగా మారింది. కీలక మైన నాయకుడిగా గుర్తింపు పొందిన ధర్మాన ప్రసాదరావుకు ఈ ఎన్నిక ఒకరకంగా శీల పరీక్ష పెడుతుందనే వాదన బలంగా వినిపిస్తోంది. ప్రధానంగా గత రెండున్నర ఏళ్ల కాలంలో వైసిపి తరఫున శ్రీకాకుళం కార్పొరేషన్ పరిధిలో పెద్దగా కార్యక్రమాలు ఏవి చేపట్టలేదు.కార్యకర్తలతో మాస్ స్పీచ్ ఒక్క కార్యక్రమంలో మాత్రమే ధర్మాన ప్రసాదరావు పాల్గొన్నప్పటికీ బలమైన ముద్రనైతే వేయలేకపోయారు. కానీ, పార్టీ పరంగా ధర్మాన తర్వాత ఇంకెవరూ లేరు అనే మాట వినిపిస్తున్న నేపథ్యంలో ఆయన శ్రీకాకుళం కార్పొరేషన్ పరిధిలో ఏ విధంగా పార్టీని గెలుపు దిశగా అడుగులు వేసేలా చేస్తారు అన్నది ప్రశ్న. ప్రధానంగా కూటమిక్కడ బలంగా పనిచేస్తుంది. శ్రీకాకుళం నియోజకవర్గ కావచ్చు శ్రీకాకుళం జిల్లాలో కావచ్చు మొత్తంగా టిడిపి జనసేన ల ప్రభావం భారీగా కనిపిస్తోంది. – ఈ క్రమంలో బలమైన కూటమి పక్షాలను ఎదుర్కొని ఇక్కడ వైసిపి పాగా వేయాలి అంటే ధర్మాన ఇంతకు నాలుగింతల కృషి చేయాల్సిన పరిస్థితి ఉంది. ఈ ఎన్నికల్లో ధర్మాన గెలుపు దిశగా అడుగులు వేస్తే తప్ప వచ్చే ఎన్నికల నాటికి ఆయన ఇమేజ్ బలపడడంతో పాటు ఆయన ఓటు బ్యాంకు పెరిగే అవకాశాలు కూడా తక్కువగానే ఉన్నాయని అంటున్నారు. ఇప్పటికిప్పుడు పరిస్థితిని చూస్తే కూటమికే శ్రీకాకుళం కార్పొరేషన్ పరిధిలో అనుకూలమైన వాతావరణం ఉంది. మాజీ ఎమ్మెల్యే గుండా లక్ష్మీదేవి కార్పొరేషన్ మేయర్ సీటు కోసం తీవ్ర స్థాయిలో ప్రయత్నం చేస్తున్నారు. దీనిని టిడిపికే కేటాయిస్తే గుండె లక్ష్మీదేవి విజయం సాధించడం సునాయాసం అవుతుంది అన్న వాదన కూడా వినిపిస్తోంది. ఇక వ్యక్తిగతంగా లక్ష్మీదేవికి ఉన్న మెజారిటీ మహిళా ఓటు బ్యాంకు మాజీ ఎమ్మెల్యేగా ఆమెకు ఉన్న గుర్తింపు కుటుంబ పరంగా ఉన్న ఇమేజ్ వంటివి కూడా కలిసి వస్తాయని అంటున్నారు. ఇవన్నీ దాటుకుని వైసీపీని ఇక్కడ గెలిపించడం కార్పొరేషన్ లో పాగా వేయటం అనేది ధర్మానకు శీల పరీక్షగా మారనుందని తెలుస్తోంది. మరి ఏం చేస్తారనేది చూడాలి.

విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. అంతరాలయంలో పూజల అనంతరం అర్చకులు రాష్ట్రపతికి వేదాశీర్వచనం ఇచ్చారు. ఆలయ అధికారులు పట్టువస్త్రాలు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. ఇంద్రకీలాద్రికి చేరుకున్న రాష్ట్రపతికి హోంమంత్రి అనిత, ఎంపీ కేశినేని చిన్ని, ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ స్వాగతం పలికారు. క్యూలైన్లలోని భక్తులకు నమస్కారం చేస్తూ రాష్ట్రపతి ముందుకు సాగారు.
అంతకుముందు దిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి రాష్ట్రపతి ముర్ము చేరుకున్నారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు కమలేశ్ పాశ్వాన్, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు లోకేశ్, అనిత, కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో విజయవాడకు చేరుకున్నారు. రాష్ట్రపతి పర్యటన దృష్ట్యా అరగంటపాటు దర్శనాలు నిలిపివేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లను ఆలయ అధికారులు పకడ్బందీగా చేపట్టారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దర్శనం అనంతరం ఇంద్రకీలాద్రిపై సామాన్య భక్తులకు యథావిధిగా దర్శనాలు కల్పిస్తున్నారు.

సరస్ మేళాలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

రేపు(15న) పున్నమి ఘాట్‌లో నిర్వహించే సరస్ మేళాలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. అనంతరం స్వయం సహాయక సంఘాల మహిళలు, లఖ్‌పతి దీదీలతో కలిసి విందులో పాల్గొని మధ్యాహ్నం గన్నవరం విమానాశ్రయం నుంచి దిల్లీకి తిరుగు ప్రయాణమవుతారు. రాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి లోపాలకు తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సీఎస్ సాయిప్రసాద్ ఆదేశించారు. అలాగే 14, 15 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, నిమిషాల వారీగా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

వైభవంగా శరన్నవరాత్రి మహోత్సవాలు

మరోవైపు ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నాలుగో రోజు శ్రీమహా చండీదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తున్నారు. దేవతల కార్యసిద్ధి, దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం మహాలక్ష్మీ, మహాకాళీ, మహాసరస్వతీ కలిసిన త్రిశక్తి స్వరూపిణిగా మహాచండీ అమ్మవారు ఉద్భవించింది. ఈ అమ్మవారిలో అనేకమంది దేవతలు కొలువై ఉన్నారు. మహాచండీ రూపంలోని దుర్గమ్మను ప్రార్థిస్తే సర్వదేవతలను ప్రార్థించినట్టేనని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అమ్మవారి అనుగ్రహం వల్ల విద్య, కీర్తి, సంపదలు లభించి శత్రువులు మిత్రులుగా మారతారు. భక్తుల సంకల్పాలు నెరవేరి విజయం సిద్ధిస్తుంది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజాము నుంచే భారీ సంఖ్యలో తరలివస్తున్నారు.

2,721 ఉపాధ్యాయ పోస్టులతో నోటిఫికేషన్ విడుదల

-మొదటిపేజీ తరువాయి

సిలబస్‌ను ఇప్పటికే ్ఖ2ంఎ.ఖజూఽటం.అఅ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని



నవంబర్ 3 లోగా పూర్తి స్థాయి నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

జాబ్ క్యాలెండర్ ప్రకారం

ఏటా డీఎస్సీ ప్రకటిస్తామని ఇచ్చిన హామీలో భాగంగా మంగళవారం రాత్రి డీఎస్సీ ప్రాథమిక (షార్ట్) నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్, పురపాలక పాఠశాలల్లో 2,111 ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులు 350, సొసైటీల్లో ప్రిన్సిపల్, పీజీటీ, టీజీటీ, పీడీ, పీఈటీ పోస్టులు 260 కలిపి మొత్తం 2,721 ఉద్యోగాల భర్తీకి మూడు వేర్వేరు నోటిఫికేషన్లు విడుదల చేసింది. నవంబరు 3 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తారు. దరఖాస్తుల స్వీకరణకు ముందే పాఠశాల విద్యాశాఖ పూర్తి స్థాయి నోటిఫికేషన్ విడుదల చేస్తుంది. ఇందులో ఖాళీలు, రిజర్వేషన్లు, అర్హతల పూర్తి వివరాలను ప్రకటిస్తుంది. సాధారణ పోస్టులతో పాటు ఈసారి ప్రత్యేక విద్య టీచర్ ఖాళీలను భర్తీ చేయనున్నారు. మొదట ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఈ నెల 15న నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉండగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతున్నందున రెండు రోజులు ముందుగానే ప్రాథమిక నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది.

కర్నూలులో 404 ఖాళీలు

సాధారణ, ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులతో కలిపి అత్యధికంగా కర్నూలు జిల్లాలో 404 ఖాళీలు ఉన్నాయి. ఆ తర్వాత ప్రకాశంలో 291, వైఎస్సార్ కడపలో 227 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనున్నారు. అత్యల్పంగా పార్వతీపురం మన్యంలో 15, విజయనగరంలో 18, పశ్చిమగోదావరిలో 20 పోస్టులు ఉన్నాయి.
సొసైటీలు, ఇతర యాజమాన్యాల్లో మొత్తం 260 పోస్టులున్నాయి. అందులో సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సొసైటీలో ఉన్నవి 85 ఖాళీలు.
ప్రిన్సిపల్ పోస్టులు మల్టీ జోన్ కాగా పీజీటీ, టీజీటీ జోనల్ పోస్టులు. ఆదర్శ పాఠశాలల్లో టీజీటీ పోస్టులను జోన్ పరిధి పోస్టులుగా ఇటీవల స్థానిక కేడర్‌లో ప్రభుత్వం పేర్కొంది.

కమల్ అమృత్ వాణి-286



స్వాతంత్ర్యం న హి స్వైరం పరిమితిర్హితమాచరణమ్।
స్వేచ్ఛాయాః సార్థకత్వం పరహక్కేషు గౌరవమ్॥
తాత్పర్యం. స్వేచ్ఛ అంటే మనకు నచ్చినట్లు ప్రవర్తించడం మాత్రమే కాదు,మన ప్రవర్తన వల్ల ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవడం కూడా. మన హక్కులను కోరుకునే మనకు ఇతరుల హక్కులను గౌరవించే బాధ్యత కూడా ఉంటుంది.స్వేచ్ఛకు విచక్షణ తోడైతే అది సౌందర్యమవుతుంది; బాధ్యత దూరమైతే అదే స్వేచ్ఛ సమస్యగా మారుతుంది.మన నిర్ణయాలు ఇతరుల గౌరవాన్ని కాపాడాలి,మన స్వేచ్ఛ సమాజ శ్రేయస్సుకు విరుద్ధం కాకూడదు. బాధ్యతతో కూడిన స్వేచ్ఛే నిజమైన వ్యక్తిత్వ వికాసానికి మరియు సౌహార్దపూర్వక సమాజ నిర్మాణానికి పునాది.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించండి

-మున్సిపాలిటీ అభివృద్ధి వైసీపీ తోనే సాధ్యం
-ఇంటింటా ప్రచారంలో వైయస్ ప్రమీలమ్మ

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 14

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైయస్ ప్రమీలమ్మ ఇంటింటా ప్రచారంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా దేవి శరన్నవరాత్రుల పురస్కరించుకొని అంకాలమ్మ దేవస్థానంలో వైఎస్ ప్రమీలమ్మ వైసిపి నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు . బుధవారం పులివెందుల పట్టణ పరిధిలోని 28వ వార్డులో పుష్పగిరి స్కూల్ లైన్, హెచ్.పీ గ్యాస్ లైన్, అంకాలమ్మపేట , పాల్ రెడ్డి ఫంక్షన్ హాల్ లైన్, తదితర ప్రాంతాల్లో కౌన్సిలర్ అభ్యర్థి వైసీపీ నాయకుల తో కలిసి వైయస్ ప్రమీలమ్మ ఇంటింట ప్రచారాన్ని నిర్వహిస్తూ, ప్రతి ఇంటి వద్దకు





వెళ్లి గత ప్రభుత్వంలో జగనన్న చేసినటువంటి సంక్షేమ పథకాలు అభివృద్ధిని వివరించారు, పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే వైసిపి తోనే సాధ్యమవుతుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ అభ్యర్థులను తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ మధు సతీమణి,మాధవి, మాజీ చైర్ పర్సన్,రుక్మిణీ, వైసిపి నాయకులు కొంగనపల్లి మురళి, వార్డ్ ఇంచార్జ్ మోట రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి, లక్ష్మీ ప్రసన్న, మాజీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, వైసిపి నాయకులు శ్రీరామ్,కార్తిక్, కొంగణపల్లి,విజయ్, వైసిపి నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

నవధాన్య పంటలో పంట కోత ప్రయోగం

లింగాల కదిలించే వార్త అక్టోబర్ 14

లింగాల మండలం, లింగాల గ్రామం లోని ప్రకృతి వ్యవసాయ రైతు అలవలపాటిరవికుమార్ రెడ్డి పొలంలో డి ఎమ్ టి భాస్కర్ రెడ్డి, మండలం ఇంచార్జి జయ నాయక్ సమక్షంలో నవధాన్యాల వంటకోతప్రయోగం జరిగింది. దీనిని ఉద్దేశించి ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతు రవికుమార్ రెడ్డి నవధాన్యాలసాగు చేసిన పొలం లో 5ఐ5 లో వంట కోత ప్రయోగం చేయడం జరిగింది ఇ 5ఐ5 లో 56ఐ162=9072 కేజీ ల బయోమాస్ వచ్చింది ఒక ఎకరలో, వీటివలన భూమిలో సారవంతం కోసం కర్బన శాతం పెరిగి నేల మంచి పోషకాలతో తయారవుతుంది. నేలలో తేమను పట్టి ఉంచే గుణాన్ని కలిగి ఉంటుంది ప్రధాన పంటకు కావాల్సిన అన్ని పోషకాలను అందిస్తుంది కాబట్టి ప్రతి ఒక్క రైతు కూడా ప్రధాన వంట కంటే ముందు ఇలా చేసుకోవడం మంచి ఫలితాలనుఇస్తుంది అన్నారు. అక్కడికి వచ్చిన క్యాడర్స్ కు మరియు రైతులకు వంట కోత ప్రయోగం ఎలా చేయాలి ఎందుకు చేయాలి చేయడం వల్ల





ఉపయోగం ఏమిటి అని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మండల్ ఇంచార్జ్ జయనాయక్ మాట్లాడుతూ పి ఎమ్ డి ఎస్ అనగా నవధాన్యాల సాగు చాలా ప్రాముఖ్యతను కలిగి ఉంది, నవధాన్యాల సాగు అనేది భూమిలో లోపించిన అన్ని పోషకాలను తిరిగి అందిస్తుంది. ఇది ప్రయోగాత్మకంగా నిరూపితమైంది, మన మండలం మన జిల్లా మన రాష్ట్రంలోనే కాకుండా మన దేశమంతా మరియు ప్రపంచమంతా కూడా నవధాన్యాలు సాగు చేసి రసాయన ఎరువులను మానుకోవడం లేదా తగ్గించుకోవడం జరుగుతుంది. కాబట్టి ప్రతి రైతు నవధాన్యాల సాగు ద్వారా రసాయన ఎరువుల ఖర్చును తగ్గించుకొని ప్రకృతిని రక్షించడంలోనూ, అప్పుల నుండి విముక్తి పొందాలని రైతులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ సి ఆర్ పి లు వి,యశోద,పి వి రమణ,ఎమ్.శోభారాణి తదితరులు పాల్గొన్నారు

కిట కిట లాడుతున్న అమ్మవారి.ఆలయాలు

-నరసింహావతారం లో శ్రీవారు





సింహాద్రిపురం కదిలించేవరకు అక్టోబర్ 14

సింహాద్రిపురం లోని అమ్మవారు ఆలయాలు దసరా వేడుకలసందర్భంగా కిట కిట లాడుతూన్నాయి. శ్రీ వారి ఆలయం లో కూడా భక్తుల సందడి నెలకొంది,శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో శ్రీవారు నరసింహావ తారం లో సింహ వాహన పల్లకి సేవలో మాడ వీధులలో తిరిగారు. పల్లకి వెంట మహిళ ల కోలాట ప్రదర్శనం సాగింది. బైపాస్ రోడ్డు పాతూరు చౌడేశ్వరి దేవీ అమ్మ వారు మహా చండీ దేవీ అవతారం ల.లో భక్తులను కనువిందు చేశా దర్శనం ఇచ్చారు. ఆలాగే గ్రామ దేవత పెద్దమ్మదేవతఅన్నపూర్ణ మాతగా భక్తులకుదర్శనం కలిగింది. అలాగే తోగట వీర క్షత్రియులు ఆయా ఆలయాల వద్ద కీర్తనలు ఆలపించి భక్తిని చాటు కున్నారు.ఆలయాల వద్ద వివిధ రకాల ప్రసాదాలను ఆలయ కమిటీ వారు దాతలు పంపిణీ చేశారు.పాతూరు చౌడేశ్వరి దేవీ ఆలయంవద్ద 5వ రోజు గురు వారం దసరా వేడుకల లో సందర్భంగా మధ్యాహ్నం 11 గంటలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరగ నున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈకార్య క్రమం లో భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చే యాలని కోరారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.

అమ్మవారి ఆశీస్సులతో విజయం చేకూరాలి

-ప్రత్యేక పూజలు నిర్వహించిన వైయస్ ప్రమీలమ్మ ,వైయస్. మాధవి
-వైసీపీ కార్యకర్తలు, నాయకులతో 29వ వార్డ్ లో విస్తృత ప్రచారం మొదలు

పులివెందుల : కదిలించే వార్త :అక్టోబర్ 14:

పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ అంకాలమ్మ దేవస్థానం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాలలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార నిమిత్తం బుధవారం వైయస్ ప్రమీలమ్మ వైయస్ మాధవి, వైసిపి నాయకులతో కలిసి ఆయా ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి వైసిపి విజయం చేకూరాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది. అనంతరం 29వ వార్డు నందు పలు ప్రాంతాలలో వైయస్ ప్రమీలమ్మ నేతృత్వంలో వైసీపీ నాయకులతో మమేకమై ఇంటింటా వైసిపి గెలుపే లక్ష్యంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్ద వార్డు ప్రజలు వైయస్ ప్రమీలమ్మను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ప్రజలతో వైయస్ ప్రమీలమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పులివెందుల





మునిసిపాలిటీ ఎంత అభివృద్ధి చెందిందని విషయం పులివెందుల ప్రజానీకానికి తెలుసని, కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పులివెందుల మున్సిపాలిటీకి ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వలేదని, అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని, గత వైసీపీ గవర్నమెంట్ హయాంలో రాష్ట్రము లో పులివెందుల మునిసపొలిటిని నెంబర్ వన్ స్థానం తీసుకెళ్లి రాష్ట్రపతి చేతుల మీదుగా ఉత్తమ మునిసిపల్ అవార్డు తీసుకున్నారు అని గుర్తు చేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి ఒక్కరూ వైసిపి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిని, కౌన్సిలర్లను తమ విలువైన ఓటుతో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఇంటి వద్ద అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మాజీ కౌన్సిలర్లు కార్యకర్తలు అభిమానులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేత్రానందంగా నవరాత్రి ఉత్సవాలు

-గాయత్రీ దేవి అలంకారంలో వాసవి అమ్మవారు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 14



పులివెందుల పట్టణ పరిధిలో నవరాత్రి ఉత్సవాలు నేత్రానందం కలిగిస్తుండగా నాలుగవ రోజు బుధవారం గాయత్రీ దేవి అలంకారంలో వాసవి అమ్మవారు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం అమ్మవారి శాలలో ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ శర్మ మరియు ఓలమయ్య ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు మరియు ఉభయదారుల పర్యవేక్షణలో ఉదయం అభిషేకం మహా మంగళహారతి అనంతరం ఉభేదారులచే ధన్వంతరి హోమం, రుద్ర హోమం, మహా నివేదన తదితర విశేష పూజలు కొనసాగాయి. అనంతరం సాయంకాల సమయాన వాసవి అమ్మవారు ప్రత్యేక వేదికలో గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని తమ ముక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ వది రోజులు పాటు నిర్వహించే ఈ కార్యక్రమాలలో వాసవి అమ్మవారు వివిధ అలంకారంలో దర్శనమిచ్చునని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆశించారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటుచేసి అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు అనుబంధ సంఘాల సభ్యులు మరియు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల పరిసర ప్రాంతాల్లోపోలీసులు విస్తృతంగా రూట్ మార్చ్

-స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోలీసుల , పోలింగ్ కేంద్రాల పరిశీలన
-శాంతియుత, స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణే లక్ష్యం
-ప్రజల భద్రతకు పటిష్ట చర్యలు
-ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసుల నిరంతర నిఘా

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 14

కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు, బుధవారం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పులివెందుల వరిసర ప్రాంతాల్లో పోలీసులు విస్తృతంగా రూట్ మార్చ్ నిర్వహిస్తూ, పోలింగ్ కేంద్రాలను సందర్శించి వరిశీలిస్తున్నారు. పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ వరిధిలోని రూట్ నంబర్--1లో అహోబిలాపురం, సీయోను పురం, ఉలిమెల ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల భద్రతకు సంబంధించిన అంశాలను వరిశీలించారు. అదేవిధంగా, రూట్ నంబర్--2,3,4,5,6లోనూ పోలీసు సిబ్బంది రూట్ మార్చ్ నిర్వహిస్తూ, సంబంధిత పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.





రూట్ మార్చ్‌తో పాటు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రజలకు భద్రతపై భరోసా కల్పిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు క్షేత్రస్థాయిలో వర్యటిస్తూ వరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసుల అప్రమత్తత, నిరంతర నిఘా కొనసాగుతాయని, ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తోంది. కార్యక్రమం లో పులివెందుల అర్బన్ సి.ఐ పురుషోత్తం రాజు, పులివెందుల ఎస్.ఐ తిమోతి, చక్రాయపేట ఎస్.ఐ హుస్సేన్, వేముల ఎస్.ఐ ప్రవీణ్ కుమార్, సింహాద్రిపురం ఎస్.ఐ ఘన మద్దిలేటి, వేంపల్లి ఎస్.ఐలు తిరుపాల్ నాయక్, చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

చింతం సుబ్బారెడ్డి నూతన గృహప్రవేశం

-డాక్టర్. మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి.





రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 14

గాలివీడు మండలం, నూలివీడు గ్రామంలో గల టిడిపి సీనియర్ నాయకుడు చింతం శివారెడ్డి సోదరుడు, చింతం సుబ్బారెడ్డి నూతన గృహప్రవేశ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ శుభకార్యానికి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండివల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి పాల్గొని నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించి, నూతన గృహం నందు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం నిండా కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు...

లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు బట్టలు పంపిణీ కార్యక్రమం

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 14

లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో కొత్తపేట డిష్ రెడ్డన్న వీధిలో లయన్ ఎం.రెడ్డప్ప రెడ్డి,అనసూయమ్మ దంపతుల ఆర్థిక సహాయంతో లయన్ ఎం.రెడ్డప్ప రెడ్డి గారి ఇంటి దగ్గర మున్సిపల్ కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం జరిగిందని వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పి.ఎస్. హరినాథ్ రెడ్డి తెలిపారు. అనంతరం దాతలు లయన్ ఎం రెడ్డప్ప రెడ్డి, అనసూయమ్మ గార్లు మాట్లాడుతూ దసరా పండగ సందర్భంగా కొత్తపేట వార్డు నందు పనిచేసే మున్సిపల్ కార్మికులకు ప్రతి సంవత్సరం బట్టలు అందించడం జరుగుతుందని మనతోపాటు కార్మికులు కూడా వండగ చేసుకొని సుఖసంతోషాలతో ఉండాలనే ఉద్దేశంతో ఈ బట్టల వంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లయన్ షేక్ ఇందాద్ అహమ్మద్,డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్, డా.లయన్ శ్యామ్ సుందర్ రెడ్డి,మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

అందరికీ ఆమోదయోగ్యమైన వ్యక్తిని పోటీలో నిలబెడతాం

-దశాబ్దాలుగా పెత్తనం చెలాయించి, చివరి అవకాశం అనడం సిగ్గుచేటు
-మున్సిపల్ ఎన్నికలపై నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన బీటెక్ రవి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 14

పులివెందుల మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థిగా ఆశావాహులు ఉన్నప్పటికీ అందరి సమ్మతితో అందరికీ ఆమోదయోగ్యమైన వ్యక్తినే బరిలో నిలుపుతామని, దశాబ్దాలుగా అధికారం చలాయిస్తూ నేడు చివరి అవకాశం అనడం సిగ్గుచేటని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. బుధవారం పులివెందులలోని తెదేపా కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో బీటెక్ రవి మాట్లాడుతూ మున్సిపాలిటీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని, వార్డుల వారీగా పోటీ చేయాలనుకునేవారి పేర్లను వరిశీలించి, ఏకాభిప్రాయంతో సింగిల్ పేరును మాత్రమే ప్రపోజల్స్‌గా పంపాలని, గతంలో కష్టకాలంలో పార్టీ కోసం ప్రాణాలకు తెగించి ఏజెంట్లుగా కూర్చున్నవారికి కౌన్సిలర్ అభ్యర్థుల ఎంపికలో ప్రాధాన్యత ఇస్తామని, అభ్యర్థి ఎంపికపై ఉన్న చిన్నపాటి ప్రతిపాదనలను పార్టీ పెద్దలతో మాట్లాడి సరిదిద్దామని, సాయంత్రం అందరికీ తెలిసిన ఒకే పేరును అధికారికంగా ప్రకటిస్తామని, పులివెందులలో ఎన్నికల ప్రచారం కోసం బౌన్సర్లను పెట్టుకున్నారంటే వాళ్ళ పరిస్థితి ఎంత దిగజారిందో, ఇప్పటికే సగం ఓడిపోయినట్లేనని విమర్శించారు. దశాబ్దాలుగా అధికారంలో ఉన్నా పులివెందులకు ఏం చేశారని, మళ్లీ ఇప్పుడు "చివరి అవకాశం" అని అడగడం సిగ్గుచేటని మండిపడ్డారు. మున్సిపాలిటీలో పనుల పేరుతో 7% కమిషన్ తీసుకుని, నాణ్యత లేకుండా పనులు చేశారని ఆరోపించారు. ప్రతి వార్డులో బాక్సులు పెట్టి, ఆ వార్డుకు ఏది కావాలో ప్రజల ద్వారా స్లిప్స్‌పై రాయించుకుని దాని ఆధారంగానే మ్యానిఫెస్టో రూపొందించి వాటికనుగుణంగానే అభివృద్ధి పనులను చేపడతామని, అభ్యర్థుల ప్రకటన తర్వాత ప్రత్యేక బ్యాచ్‌లుగా



విడిపోయి, ప్రతి రోజూ ప్రతి వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఈ వది రోజులు అందరూ కష్టపడితే పులివెందుల మున్సిపాలిటీని గెలుచుకోవడం ఖాయమని, తద్వారా రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు కూడా సులభమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ సింధూర్ స్ఫూర్తితో వీధికి నామకరణం

-బోర్డును ఆవిష్కరించిన బీజేపీ నేతలు
-మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానానికి కృషి చేస్తామని వెల్లడి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 14

దేశానికి గర్వకారణంగా నిలిచిన 'ఆపరేషన్ సింధూర్' స్ఫూర్తితో పులివెందుల పట్టణంలోని నారాయణ కాలేజ్ సమీపంలో ఉన్న వీధికి స్థానిక నాయకులు 'సింధూర్ వీధి'గా నామకరణం చేసి నామఫలకాన్ని (బోర్డు) ఏర్పాటు చేశారు.?ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ దేశభక్తి, జాతీయ గౌరవం,భారత సైనికుల అసమాన ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన 'ఆపరేషన్ సింధూర్'ను స్మరించుకుంటూ ఈ పేరును ఎంపిక చేసినట్లు తెలిపారు.భారత సైన్యం ప్రదర్శించిన వరాక్రమం, త్యాగాలు మరియు జాతీయ భావాలను భావితరాలకు నిరంతరం గుర్తుచేసేందుకే ఈ కార్యక్రమం చేవట్టినట్లు పేర్కొన్నారు.?త్వరలో జరగనున్న మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 'సింధూర్ వీధి' పేరును అధికారికంగా ఆమోదింపజేసేలా తీర్మానం చేయిస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఇలాంటి కార్యక్రమాలు నేటి యువతలో దేశభక్తిని, బాధ్యతాయుత భావాలను పెంపొందిస్తాయని వారు తెలిపారు.?ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దాసరి భాను ప్రకాష్, బీజేపీ పులివెందుల మండల అధ్యక్షుడు వై.నవీన్,అసెంబ్లీ కన్వీనర్ తేరా మహేశ్వర్ రెడ్డి,నాయకులు తిరుపాల్ రెడ్డి,లక్ష్మయ్య,విజయలక్ష్మి, లక్ష్మీ

నాడీ,రమణారెడ్డి, వాజ్పేయి నాయుడు,విష్ణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సింహ వాహనంపై యోగ నరసింహుని అలంకారంలో శ్రీ మలయప్ప స్వామి







-సింహ వాహనం.. ధైర్యానికి, పరాక్రమానికి ప్రతీక

-గోవింద నామస్మరణలతో మార్మోగిన తిరుమాడ వీధులు

తిరుమల కదిలించే వార్త 14 అక్టోబర్

తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజైన బుధవారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు సింహ వాహనంపై యోగ నరసింహస్వామి అలంకారంలో భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. సింహ వాహనంపై కొలువుదీరిన స్వామివారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకున్న భక్తులు గోవింద నామస్మరణలతో భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. భక్తి వైభవంతో సాగిన సింహ వాహనసేవ గోవింద నామస్మరణలతో మార్మోగిన తిరుమాడ వీధుల్లో సింహ వాహనసేవ అత్యంత వైభవంగా సాగింది. ముందుగా గజరాజులు గంభీరంగా నడుస్తుండగా, భక్తబృందాల భజనలు, కోలాటాలు, జీయంగార్ల వేదఘోష, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కన్నులపండువగా జరిగింది. తిరుమల పురవీధులు భక్తి, ఆధ్యాత్మికత, హరినామ సంకీర్తనలతో పులకించిపోయాయి.

-సింహ వాహనం -- ధైర్యానికి, పరాక్రమానికి ప్రతీక

సింహం ధైర్యం, పరాక్రమం, తేజస్సు, గంభీరతలకు ప్రతీక. దుష్టశిక్షణ, శిష్టరక్షణ సంకల్పాన్ని చాటుతూ శ్రీ మలయప్పస్వామివారు సింహ వాహనాన్ని అధిరోహించారు. యోగ నరసింహస్వామి అలంకారంలో స్వామివారి దివ్యదర్శనం భక్తులకు నిర్భయత్వం, ఆత్మవిశ్వాసం, ధర్మమార్గంలో నడిచే స్ఫూర్తిని అందించింది. భగవంతుని అనుగ్రహంతో ధర్మమే విజయాన్ని సాధిస్తుందనే ఆధ్యాత్మిక సందేశాన్ని ఈ వాహనసేవ చాటిచెప్పింది. ఈ వాహనసేవలో తిరుమల శ్రీవారి ఆలయ పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో శ్రీ సీహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, శ్రీమతి జానకిదేవి, శ్రీమతి రంగశ్రీ, శ్రీ శాంత రామ్, సీవీఎస్‌వో కే.వి. మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైయస్ కుటుంబానికి పులివెందుల ప్రజలే బలం

-బౌన్సర్లను పెట్టుకోవాల్సిన అవసరం లేదు

-కూటమి ప్రభుత్వ హయాంలో దోచుకున్నది దాచుకున్నదే ఎక్కువ

-పులివెందుల అభివృద్ధి కాదు అంధకారంలోకి నెట్టుతున్నారు

-బీటెక్ రవి వ్యాఖ్యలపై పులివెందుల వైకాపా నేతల మండిపాటు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 14

కూటమి ప్రభుత్వ రెండేళ్ల కాలంలో మాఫియా ద్వారా దోచుకున్నది దాచుకున్నది ఎక్కువ అని, పులివెందుల మున్సిపాలిటీలో వీధిలైట్ల మరమ్మత్తులు లేక అంధకారంలో ప్రజలు గడువుతున్నారని పులివెందుల వైకాపా నేతలు పేర్కొన్నారు. పులివెందుల మున్సిపాలిటీలో ఎన్నికలకు సంబంధించి బీటెక్ రవి చేసినటువంటి వ్యాఖ్యలపై వైకాపా నేతలు కొంగనవల్లి రవి, అబ్దుల్, భాస్కర్ తదితరులు మండిపడుతూ బీటెక్ రవి మతి శ్రమించి మాట్లాడుతున్నారని వారి మాటలు చూస్తుంటే కొత్త బిచ్చగాడు పొద్దు ఎరగడు ఆన్నట్టుగా ఉన్నాయని, 40 ఏళ్లుగా పులివెందుల ప్రజలు వైఎస్ కుటుంబాన్ని ఆదరిస్తున్నారని, వైయస్ కుటుంబానికి పులివెందుల ప్రజలే బలం. బౌన్సర్లను పెట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. పులివెందుల ప్రాంతానికి నువ్వు బీటెక్ రవి గాని, నాయకుడు చంద్రబాబు నాయుడు గాని చేసింది ఏమీ లేదని, మీకు దమ్ము ధైర్యం ఉంటే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తే ప్రజలలో వైయస్ కుటుంబానికి ఉన్న బలం ఏంటో తెలుస్తుందని, ప్రజలు మీ పార్టీకి ఓట్లు వేయరని తెలిసే పోలీసులను అడ్డుపెట్టుకొని ఎన్నికలు నిర్వహించాలని ప్రయత్నిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో మీ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా ధైర్యంగా ఎదుర్కొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీతో విజయం



సాధిస్తుందని, పోలింగ్ స్టేషన్ల దగ్గర కంప్లైంట్ బాక్స్ పెడితే క్విట్ బిటెక్ రవి అని మీ దౌర్జన్యాలను, జూదాలను అసహ్యించుకింటూ బాక్స్ లో చీటీలు రాసి వేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

శ్రీ కూష్మాండదేవి అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ తల్లి





-శరన్నవరాత్రి ఉత్సవాలకు భక్తుల తాకిడి.. ఆలయంలో విశేష పూజలు

వేంపల్లె అక్టోబరు 14 కదిలించే వార్త:

వేంపల్లె పట్టణంలోని సాయినగర్‌లో కొలువుదీరిన శ్రీ దుర్గాదేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు శ్రీ దుర్గమ్మ తల్లి శ్రీ కూష్మాండదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు పట్టణంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ అర్చకులు శాకల్య విష్ణుశర్మ నేతృత్వంలో అమ్మవారికి పంచామృత అభిషేకం, మంత్రపుష్పం, మహా మంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని శ్రీ కూష్మాండదేవిగా సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలు, ప్రత్యేక పుష్పాలతో సుందరంగా అలంకరించారు. పది రోజుల పాటు శరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు ఎం. రవికుమార్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 20న నిర్వహించనున్న శ్రీ దుర్గమ్మ తల్లి గ్రామోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని నిర్వాహకులు కోరారు.

వేంపల్లెలో జయలక్ష్మి దేవిగా భక్తులకు అభయమిచ్చిన వాసవి మాత







కోలాటం చేసిన శ్రీ వాసవి కోలాట బృందం

-నాలుగో రోజు శరన్నవరాత్రి ఉత్సవాల్లో విశేష పూజలు..

ఆకట్టుకున్న జానపద కార్యక్రమాలు

వేంపల్లె అక్టోబర్ 14 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని 122 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నాలుగో రోజు బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత శ్రీ జయలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చి కటాక్షించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, పాలకవర్గం, ఉత్సవ కమిటీ సభ్యులు ఈ వివరాలను వెల్లడించారు. ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి పంచామృతాభిషేకం, నివేదన, మంత్రపుష్పం, మహామంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అలంకరించిన ఉత్సవమూర్తి వాసవి మాతను శ్రీ జయలక్ష్మి దేవిగా కొలువుదీర్చి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీ వాసవి కోలాట బృందం ప్రదర్శించిన కోలాటం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. శ్రీ వాసవి కల్యాణ మండపం ఆవరణలో హైదరాబాద్‌కు చెందిన గుణ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రేలా రే రేలా' కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. జానపద కళాకారుడు రేలా రే రేలా గోపాల్ తన శక్తివంతమైన గాత్రంతో ఆలపించిన జానపద గీతాలు, నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. వేంపల్లె పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన 55 అడుగుల అమ్మవారి విద్యుత్ కటౌట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పట్టణంలోని ప్రధాన రహదారులు, పురవీధుల్లో ఏర్పాటు చేసిన చౌడమ్మ, దుర్గమ్మ, లక్ష్మీదేవి, పద్మావతి అమ్మవార్ల విద్యుత్ కటౌట్లు భక్తులను ఆకట్టుకున్నాయి. దసరా ఉత్సవాల సందడి పట్టణమంతా నెలకొంది. ఈ కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కల్యాణ మండపం, అవోపా, మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి, అవోపా మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

దేశానికి నంబర్ వన్ ద్రోహి బీజేపీ

-ప్రాంతీయ పార్టీలు బీజేపీ చేతిలో కీలుబొమ్మలు

-స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించండి.. రాష్ట్రాన్ని రక్షించండి

-కాంగ్రెస్ నేతలు ఎన్. రఘువీరారెడ్డి, డాక్టర్ ఎన్. తులసిరెడ్డి

వేంపల్లె అక్టోబర్ 14 (కదిలించే వార్త):

దేశానికి, రాష్ట్రానికి బీజేపీ తీరని ద్రోహం చేస్తోందని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు, పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి ఎన్. రఘువీరారెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విమర్శించారు. టీడీపీ, వైఎస్సార్‌సీపీ, జనసేన వంటి ప్రాంతీయ పార్టీలు బీజేపీ చేతిలో కీలుబొమ్మలుగా మారాయని ఆరోపించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీతో పాటు దానికి మద్దతుగా నిలుస్తున్న ప్రాంతీయ పార్టీలను ఓడించి, కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం వేంపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో కరువు విలయతాండవం చేస్తోందని కాంగ్రెస్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీరు, సాగునీరు, పశుగ్రాసం, ఉపాధి లభించక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇంతటి సంక్షోభం నెలకొన్నప్పటికీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. బియ్యం, పప్పుదినుసులు, వంటనూనెలు, ఉల్లి, మిర్చి, చక్కెర, కూరగాయల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులకు భారంగా మారాయని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు అందుబాటులో లేక గృహిణులు వంట చేయాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయిస్తూ కూర్చున్నట్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యవహారశైలి ఉందని ఎద్దేవా చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు 'అమ్మ హస్తం' పథకం ద్వారా చౌక ధరల దుకాణాల ద్వారా తొమ్మిది రకాల నిత్యావసర సరుకులను ప్రజలకు అందించేవని గుర్తుచేశారు. పెరుగుతున్న ధరల నుంచి సామాన్యులకు ఉపశమనం కల్పించేందుకు అదే తరహాలో నిత్యావసర సరుకులను చౌక ధరలకు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపుతామని నేతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసం కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మడకశిర మాజీ ఎమ్మెల్యే సుధాకర్, కదిరికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీహరి ప్రసాద్, అహ్మద్ హుస్సేన్, మోహన గాంధీ, నచ్చుబాలకృష్ణ యాదవ్, కడప జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ సమన్వయకర్త సింగం శివమోహన్ రెడ్డి, ప్రొద్దుటూరు కాంగ్రెస్ నాయకులు వూల నజీర్, జిలానీ భాష, ఎర్రగుంట్ల ఓబయ్య, వేంపల్లె మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణ, వేముల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చాగలేటి వెంకటేష్, సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బద్రి, రాఘవయ్య, ఐచర్ రమణ, వేమయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి ఆహ్వానం..

-ఆహ్వాన పత్రికను అందించిన ఆలయ చైర్మన్ మరియు దేవస్థానం ఈ.వో ఢ అధికారులు...

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 14



రాయచోటి పట్టణంలో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి దసరా నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ నెల 11వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనున్న శరన్నవరాత్రి దసరా ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ దేవస్థానం చైర్మన్ తిరుమల మనోజ్ కుమార్ మరియు దేవస్థానం ఈ వో డి.వి రమణారెడ్డి,కమిటీ సభ్యులతో కలిసి రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి ఆహ్వాన పత్రికను అందజేశారు.. ఈ సందర్భంగా భద్రకాళి సమేత వీరభద్ర స్వామి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మంత్రి ఆకాంక్షించారు...

ఎన్నికల నిర్వహణలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. కమిషనర్ ఎం.జయకృష్ణ.



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 14 అక్టోబర్

తిరుపతి నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికలను ఎన్నికల నియమావళి, నిబంధనలకు అనుగుణంగా అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణపై బుధవారం ఆర్.ఓలు, ఏ.ఆర్.ఓలతో నగరపాలక సంస్థ కార్యాలయం లో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నేటి నుండి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అధికారులు అందరూ ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పకుండా పాటించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ విధులు నిర్వర్తించాలని సూచించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద అప్రమత్తతతో వ్యవహరిస్తూ, ఎన్నికల ప్రక్రియలో సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు. ప్రిసైడింగ్ ఆఫీసర్స నిబంధనలకు సంబంధించిన పుస్తకాలను శ్రద్ధగా చదివి ఎలాంటి తప్పిదాలకు తావు ఇవ్వకుండా నామినేషన్ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు . ఈ సమావేశంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, భరత్ నాయక్, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, తహసీల్దార్ సురేష్ బాబు, ఆర్.ఓ లు, ఏ.ఆర్.ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

గోమాతకు పూజ.. సనాతన ధర్మానికి గౌరవం


-ఎస్వీ గోశాలకు 5 దేశీయ గోవులను విరాళంగా అందజేసిన టీటీడీ అదనపు ఈవో



తిరుపతి కదిలించే వార్త 14 అక్టోబర్

తిరుపతిలో గోశాలలో సనాతన ధర్మంలో గోమాతకు విశిష్ట స్థానం ఉందని, ప్రతి ఒక్కరూ గోమాతను పూజించి గోసంరక్షణకు తమ వంతు కృషి చేయాలని టీటీడీ అదనపు ఈవో శ్రీ సీహెచ్ వెంకయ్య చౌదరి పేర్కొన్నారు. తిరుపతిలోని టీటీడీ ఎస్వీ గోశాలకు బుధవారం ఆయన 5 దేశీయ గోవులను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ అర్చకులు ముందుగా ఎస్వీ గోశాలలోని శ్రీ వేణుగోపాలస్వామికి పూజలు నిర్వహించిన తర్వాత గోదాన పూజ చేయించారు. ఆ తర్వాత అదనపు ఈవో గోవులకు దానా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గోవును తల్లిగా భావించి పూజించడం మన సనాతన సంప్రదాయమని తెలిపారు. గోపూజతో శుభకార్యాలను ప్రారంభించడం శుభప్రదమని సనాతన ధర్మం చెబుతోందన్నారు. అనంతరం 5 గోవులను ఎస్వీ గోశాల డైరెక్టర్ శ్రీ శివకుమార్‌కు అందజేశారు. గోశాలను సందర్శించిన అదనపు ఈవో గోవులకు అందిస్తున్న దానా, వాటి ఆరోగ్య సంరక్షణ, నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోవుల సంరక్షణకు సంబంధించి పలు సూచనలు చేశారు. గోశాల నిర్వహణపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోశాల మేనేజర్లు డా. డి. నాగరాజు, డా. టి.వి. సుధాకర్, డా. బాలసుబ్రహ్మణ్యం, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీ వెంకటాద్రి పాల్గొన్నారు.

టిడిపి పార్టీ ఆఫీసుని ప్రారంభించిన ఎమ్మెల్యే థామస్



చిత్తూరు రూరల్ కదిలించే వార్త 14 అక్టోబర్

గంగాధరనెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండల కేంద్రములో ఈ రోజు మండల అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ అధ్యక్షతన నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు లిడాక్టర్ వి ఎం థామస్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 101మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యేగారు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు చెక్కుదుకుప్పం షణ్ముఖ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టిబాబు , జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్, మండల అధ్యక్షులు రుద్రయ్య , చంగల్రాయ మందిడి, స్వామి దాస్, వాసు, ఎమ్మార్పో బాబు, జిల్లా ఉపాధ్యక్షులు రవి యాదవ్, నాయకులు చాణిక్య ప్రతాప్, మునిచంద్రారెడ్డి, చెంగల్రాయ రెడ్డి, మురళీమోహన్, సువాల మని రాజారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, చంద్రబాబు రెడ్డి, సుధాకర్ రెడ్డి, శివరాం యాదవ్, చిట్టెమ్మ, సుధాకర్, నవీన్, గుణశేఖర్, పవన్ కుమార్, గాంధీ, ప్రభు, రమణ రెడ్డి, చిరంజీవి, రాణి, జ్యోతి, రామ్ కుమారి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీలో సిబ్బందికి నైపుణ్య శిక్షణ

-నాలుగు రోజుల పాటు కంప్యూటర్ నైపుణ్యాలు, డిజిటల్ భద్రతపై అవగాహన

వేంపల్లె అక్టోబర్ 14 (ప్రభాత వార్త):



ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీలో నాన్ టీచింగ్ సిబ్బందికి నైపుణ్యాలను పెంపొందించేందుకు నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ నెల 14 నుంచి 17వ తేదీ వరకు కంప్యూటర్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీ, స్కిల్ ఏపీ--ఏపీఎస్ఎస్‌డీసీ సంయుక్తంగా చేఒ ట్టాయి.డిస్ట్రిక్ట్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ స్కిల్ ఆఫీసర్ సురేశ్, డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ విజయవినీల్ ఆధ్వర్యంలో శిక్షణ కొనసాగుతోంది. 'నేర్చుకోండి.. సాధన చేయండి.. ఎదగండి' అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో కంప్యూటర్ వినియోగం, సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నారు.డిజిటల్ లావాదేవీలను సురక్షితంగా నిర్వహించే విధానాలు, ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నారు. శిక్షకులు ఎం. నరసింహులు, ఎస్. దివాకర్ వివిధ అంశాలపై శిక్షణ అందిస్తున్నారు.సిబ్బందిలో కంప్యూటర్ నైపుణ్యాలను పెంపొందిం చడంతోపాటు డిజిటల్ భద్రతపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని డైరెక్టర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సూచించారు.ఈ కార్యక్రమాన్ని ఈబీఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ బిన్నీ, అసోసియేట్ కోఆర్డినేటర్ దుర్గా కిషోర్ సమన్వయం చేస్తున్నారు.

జనసేన తరఫున కౌన్సిలర్ అభ్యర్థులపై చర్చలు

-టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవితో జనసేన సమన్వయకర్త దాసరి రవిశంకర్ భేటీ



వేంపల్లె అక్టోబర్ 14 (కదిలించే వార్త):

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పులివెందుల మున్సిపాలిటీలో జనసేన పార్టీ తరఫున వార్డు కౌన్సిలర్లుగా పోటీ చేయడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థుల అంశంపై చర్చలు జరిగాయి. ఈ మేరకు పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవితో జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయకర్త దాసరి రవిశంకర్ సమావేశమై చర్చించారు.మున్సిపాలిటీ వరిధిలోని వివిధ వార్డుల నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న అభ్యర్థులకు సంబంధించిన అంశాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాబోయే ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక, స్థానిక రాజకీయ పరిస్థితులకు సంబంధించి ఇరువురు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ చర్చలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి

నందీశ్వరాలయంలో అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

-శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో నాలుగో రోజు ప్రత్యేక పూజలు

వేంపల్లె అక్టోబర్ 14 (కదిలించే వార్త):



వేంపల్లె మండలం నందివల్లి గ్రామంలోని శ్రీ నందీశ్వరాలయంలో శ్రీ దేవీ నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో నాలుగో రోజు బుధవారం అమ్మవారిని శ్రీ అన్న పూర్ణాదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.సకల జీవరాశులకు అన్నాన్ని ప్రసాదించే జగన్మాత శ్రీ అన్నపూర్ణాదేవి అనుగ్రహంతో ప్రతి ఇంటా అన్నసమృద్ధి, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని భక్తులు ప్రార్థించారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరుకు న్నారు.' అన్నపూర్ణే సదాపూర్ణే శంకరప్రాణవల్లభే.. జ్ఞానవైరా గ్యసిద్ధ్యర్థం భిక్షాం దేహి చ పార్వతి' అంటూ అమ్మవారిని భక్తితో స్మరించారు.దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్థానిక సంస్థల ఎన్నికల భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

-నాయుడుపేట, పుత్తూరు, వెంకటగిరిలో ఎన్నికల కేంద్రాల పరిశీలన.

-స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లు, రిసెప్షన్ కేంద్రాల భద్రతపై సమీక్ష.



తిరుపతి రూరల్ కదిలించే వార్త అక్టోబర్ 14

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నాయుడుపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పుత్తూరులోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల, వెంకటగిరిలోని విశ్వోదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లు, రిసెప్షన్ కేంద్రాలను సంబంధిత పోలీసు, రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించి, బ్యాలెట్ బాక్సుల భద్రత, స్ట్రాంగ్ రూమ్‌ల పర్యవేక్షణ, కౌంటింగ్ హాళ్లు, రిసెప్షన్ కేంద్రాల వద్ద భద్రతా నిర్వహణపై అధికారులకు వలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి కేంద్రంలో భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పోలీసు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో సంబంధిత డీఎస్పీలు, సీఐలు, పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులు అందుకున్న వైయస్ ప్రమీలమ్మ

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 14

పులివెందుల పట్టణ పరిధిలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా బుధవారం వైయస్ మనోహర్ రెడ్డి సతీమణి వైయస్ ప్రమీలమ్మ మరియు ఇతర వైసిపి మహిళలతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఘన స్వాగతం పలికి వైఎస్ ప్రమీలమ్మను దృశ్యాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్సిపి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి వైఎస్ పరిమిలమ్మ వార్డు పర్వాటర్లో అమ్మవారి శాల ఆర్యవైశ్య మహిళ సభ్యులు ఆహ్వానం మేరకు అమ్మవారి శాల అమ్మవారిని దర్శనం చేసుకుని వాసవి మాతను ఆర్యవైశ్య సంఘాల ద్వారా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ ప్రమీలమ్మ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అమ్మవారి ఆశీస్సులతో, తమ విలువైన ఓటును వైసిపి మున్సిపల్ చైర్మన్





అభ్యర్థి కౌన్సిలర్లకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మహిళలు నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముత్యపుపందిరిపై సీతా స్వయంవరం అలంకారంలో శ్రీవారు



-ధనుర్భంగం ఘట్టాన్ని తలపిస్తూ భక్తులకు దివ్యదర్శనం

-గోవింద నామస్మరణలతో మార్మోగిన తిరుమల మాడ వీధులు

తిరుమల కదిలించే వార్త 14 అక్టోబర్



తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు బుధవారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు శ్రీదేవి, భూదేవి సమేతంగా ముత్యపుపందిరి వాహనంపై భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. ధనుర్భంగం (సీతా స్వయంవరం) ఘట్టాన్ని తలపిస్తూ, శ్రీవారు శ్రీరామచంద్ర. మూర్తి, అమ్మవార్లు సీతా లక్ష్మణుల అలంకారంలో దర్శనమివ్వడం విశేష ఆకర్షణగా నిలిచింది. స్వామివారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. వైభవంగా సాగిన వాహనసేవలో వివిధ కళాబృందాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గోవింద నామస్మరణలతో మాడ వీధులు మార్మోగగా, పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తరించారు. ముత్యాలు చల్లదనం, ప్రశాంతతకు ప్రతీకలుగా నిలుస్తాయి. ముత్యపుపందిరిపై శ్రీదేవి, భూదేవి సమేతంగా విహరించే శ్రీ మలయప్పస్వామివారిని దర్శించుకోవడం భక్తులకు ఆధ్యాత్మికానందాన్ని కలిగిస్తుంది. ఈ దివ్యదర్శనంతో మనశ్శాంతి, సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో శ్రీ సీహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు శ్రీమతి జానకీదేవి, శ్రీమతి రంగశ్రీ, నరేష్ కుమార్, జేఈవో హెచ్ అండ్ ఈ గోపినాథ్, సీవీఎస్వో కే.వీ. మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు తదితర అధికారులు పాల్గొన్నారు.

కనకాచలంపై శ్రీ దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న శ్రీమతి కాటంరెడ్డి పవిత్ర రెడ్డి

బియ్యపు దేవీ నవరాత్రుల నాలుగవ రోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం



తిరుపతి కదిలించే వార్త 14 అక్టోబర్



శ్రీకాళహస్తి లో దేవీ నవరాత్రుల సందర్భంగా నాలుగవ రోజు కనకాచలంపై కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ దుర్గమ్మ తల్లిని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె శ్రీమతి కాటంరెడ్డి. పవిత్ర రెడ్డి బియ్యపు భక్తిశ్రద్ధలతో దర్శించుకునారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. అనంతరం శ్రీమతి కాటంరెడ్డి పవిత్ర రెడ్డి బియ్యపు మాట్లాడుతూ, శ్రీ దుర్గమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపతో శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలందరికీ మంచి జరగాలని ప్రార్థించారు.

డ్రైవర్స్ కాలనీలో ఘనంగా భవానీల పడిపూజ కార్యక్రమం

-ముఖ్యఅతిథిగా పాల్గొన్న కంబాల శ్రీనివాసరావు దంపతులు

-దేవీ నవరాత్రి మహోత్సవాలు, భవానీల పడిపూజ కార్యక్రమానికి కంబాల రూ. 5 లక్షలు విరాళం

గోకవరం అక్టోబర్ 14 (కదిలించే వార్త)





జగ్గంపేట నియోజకవర్గం, గోకవరం డ్రైవర్స్ కాలనీలో మంగళవారం రాత్రి భవానీల పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ పడిపూజ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మవరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్‌పీ-1 కంబాల శ్రీనివాస రావు,వద్మావతి దేవి గంగారత్నం దంపతులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కంబాల శ్రీనివాసరావు దుర్గమ్మ అలయంలో అమ్మవారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు.తొలిత కంబాల శ్రీనివాసరావు దంపతులకు, భవానీలు, డ్రైవర్స్ కాలనీ ప్రజలు, మహిళలు హరతులు పట్టి, ఘన స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు.అనంతరం కంబాల శ్రీనివాసరావు దంపతులు గణపతి పూజ నిర్వహించి, పడి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.డ్రైవర్స్ కాలనీ దేవీ నవరాత్రి మహోత్సవాలు, మరియు, భవానీల పడిపూజ కార్యక్రమాల నిర్వహణకు కంబాల శ్రీనివాసరావు రూ. 5 లక్షల విరాళం అందజేశారు.ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవీ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం, ఐకమత్యం పెంపొందుతాయని అన్నారు.అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు.అనంతరం భవానీలు, భక్తులకు, తాంబూలాలు అందించారు. ఈ కార్యక్రమంలో భవానీలు, డ్రైవర్స్ కాలనీ ప్రజలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా 25 మంది సుహాసిన్లకు ఓడి బియ్యం కార్యక్రమం



-సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 శుక్రవారం ల శుభంకరి అమ్మవార్ల ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం విదితమే.

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 14 :







దసరా నవరాత్రులు పురస్కరించుకొని అనురాధ నక్షత్రంలో నాలుగో రోజు దాదాపు 25 మంది సుహాసిని లకు ఒడి బియ్యం అందజేశారు ఈ కార్యక్రమానికి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమాంబ్వరి అమ్మవారి దేవాలయంలో ఓడి బియ్యం కార్యక్రమం నిర్వహించబడుతుంది అంతేకాకుండా ఈనెల 18 వరకు తేదీన దుర్గాష్టమి పురస్కరించుకొని సంవత్సరం నుండి పది సంవత్సరాల లోపల గల చిన్నారులకు కుమారి పూజ నిర్వహించబడుతుంది అని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర బిఎన్ఎన్ఎల్ నాగరాజు శర్మ దంపతులు తదితరులు పాల్గొన్నారు

జగ్గంపేట మండలంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ విస్తృత తనిఖీలు











-ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై జేసీ సమీక్ష

జగ్గంపేట,అక్టోబర్ 14 (కదిలించే వార్త)

రాబోయే ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయడమే కాకుండా, ధాన్యం తూకాల్లో పూర్తి పారదర్శకత పాటించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జగ్గంపేట మండలంలో బాలాజీ రైస్ మిల్ తనిఖీ బియ్యం మిల్లు, చౌక ధరల దుకాణాలు, నిల్వ కేంద్రాలు, రైతు సేవా కేంద్రాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ పర్యటనలో భాగంగా జేసీ మొదటగా శ్రీ బాలాజీ బియ్యం మిల్లును సందర్శించి, మిల్లులోని యంత్రాల పనితీరు, ధాన్యం ఆరబెట్టే యంత్రాల సామర్థ్యం, బియ్యం తయారీ ప్రక్రియను కూలంకషంగా తనిఖీ చేశారు. రాబోయే పంట కాలంలో ధాన్యం కొనుగోళ్ల నిర్వహణకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణ సమయానికి ఎలాంటి సాంకేతిక సమస్యలు లేకుండా, సీజన్ ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేసుకోవాలని మిల్లు నిర్వాహకులకు స్పష్టమైన సూచనలు చేశారు.అదేవిధంగా, జగ్గంపేట మండలం రామవరం గ్రామంలోని చౌక ధరల దుకాణం నంబరు 0418021ను సందర్శించి నిత్యావసర సరుకుల వంపిణీని పరిశీలించారు. దుకాణానికి చేరిన సరుకుల నిల్వలు, పంపిణీ తీరుపై డీలరును వివరాలు అడిగారు. బియ్యం కార్డుల్లోని సభ్యుల విద్యుత్ సమ్మతి ధ్రువీకరణను వేగవంతం చేయాలని, సరుకుల పంపిణీ శాతాన్ని మరింత పెంచాలని ఆదేశించారు. అలాగే లబ్ధిదారుల ఫోన్ నెంబర్లు అనుసంధాన ప్రక్రియను సత్వరమే పూర్తి చేయాలని చౌక ధరల దుకాణం నిర్వాహకుడిని ఆదేశించారు.అనంతరం జేసీ జగ్గంపేట నిత్యావసర సరుకుల నిల్వ కేంద్రాన్ని సందర్శించి, అక్కడి తూకం యంత్రాల పనితీరును స్వయంగా తనిఖీ చేశారు. తూకాల్లో ఖచ్చితత్వం పాటిస్తున్నారా లేదా అని పరిశీలించి, ధాన్యం తూక ప్రక్రియలో పూర్తి పారదర్శకత ఉండాలని స్పష్టం చేశారు. ఎక్కడా తూకాల్లో తేడాలు రాకుండా పక్కాగా వ్యవహరించాలని సంబంధిత అధికారులను హెచ్చరించారు.తదుపరి జగ్గంపేట--1 రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి, ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ముందస్తు చర్యలపై అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. మండలంలో ధాన్యం కోతల పరిస్థితి, పంట కోత యంత్రాల లభ్యత, సేకరణకు కావలసిన గోనె సంచులతో సహా ఇతర వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం విక్రయించే క్రమంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా, కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా సమగ్ర ప్రణాళికతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ పర్యటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఆనందరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రసన్న లక్ష్మి దేవి, తహసీల్దార్ రమేష్ ఇతర శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు





అనంతపురం, విద్య, కదిలించే వార్త, అక్టోబర్ 14 :

స్థానిక రుద్రంపేట బైపాస్ నందు గల బాలాజీ కాలేజ్ ఫార్మసీ కళాశాల లో మహిళా సాధికారత విభాగం (Women Empowerment Cell) ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలికల హక్కులు, చట్టపరమైన రక్షణలు, సమానత్వం మరియు సాధికారతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ ఎన్. రాజశేఖర్ హాజరయ్యారు. గౌరవ అతిథులుగా సీనియర్ న్యాయవాదులు శ్రీ సి. శ్రీనివాసులు, శ్రీ ఎన్.హరి కృష్ణ, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ శ్రీ గోవిందరాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, మహిళలకు ఉన్న చట్టపరమైన రక్షణలు, విద్యా హక్కు, సమాన అవకాశాలు, బాల్యవివాహాల నివారణ, మహిళలపై జరిగే వేధింపులు మరియు వివక్షను ఎదుర్కొనే విధానాల గురించి వివరించారు. బాలికలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, అన్యాయం లేదా వేధింపులు ఎదురైనప్పుడు భయపడకుండా సంబంధిత అధికారులను, న్యాయ సేవా సంస్థలను సంప్రదించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, బాలికలు తమ హక్కులపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. తమపై జరిగే అన్యాయాన్ని గుర్తించి, చట్టపరమైన సహాయం పొందే విధానాలను తెలుసుకోవాలని, విద్య ద్వారా స్వావలంబన సాధించి సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని సంపాదించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలికల హక్కుల పరిరక్షణ, మహిళల పట్ల గౌరవం, లింగ సమానత్వం, బాల్యవివాహాల నిర్మూలన మరియు మహిళలపై జరిగే హింసను అరికట్టడం వంటి అంశాలపై విద్యార్థులందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని మహిళా సాధికారత విభాగం కన్వీనర్ శ్రీమతి రాధిక సమన్వయం చేశారు.

స్థానిక సంస్థలఎన్నికల నిర్వహణకు సమగ్ర కార్యాచరణతో సిద్ధం కావాలి

-జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

-సమాంతరంగా పట్టణ, ప్రాదేశిక, గ్రామ పంచాయతీ ఎన్నికలు

-అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,అక్టోబరు,14:

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణతో సిద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు..డిఆర్ఓ కొండయ్య, జెడ్పీ సీఈఓ వెంకటసుబ్బయ్య, డిపిఓ వెంకటరత్నం,ఆర్‌డిఓలు,మున్సిపల్ కమిషనర్లు,తహసీల్దార్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పరిమిత సమయంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలంటే ముందస్తు సన్నద్ధత, శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన కాలపరిమితికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పట్టణ స్థానిక సంస్థలు, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు, గ్రామ పంచాయతీల ఎన్నికల ప్రక్రియలు వరుసగా, కొన్ని దశల్లో సమాంతరంగా కొనసాగనున్న నేపథ్యంలో ప్రతి అధికారి తన విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహనతో ఉండాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తొలిదశలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు, రెండో దశలో మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికలు, మూడో దశలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియ డిసెంబరు 2వ తేదీ వరకు కొనసాగనున్న నేపథ్యంలో ప్రతి దశకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.

-పట్టణ (మున్సిపల్) స్థానిక సంస్థల ఎన్నికలు...

వట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా అక్టోబరు 14న రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటన, అక్టోబరు 16న ఎన్నికల అధికారి నోటీసు, నామినేషన్ల స్వీకరణ, అక్టోబరు 18న నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ, అక్టోబరు 19న నామినేషన్ల పరిశీలన, అక్టోబరు 21న నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీగా నిర్ణయించారు. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నారు. అక్టోబరు 28న పోలింగ్, అక్టోబరు 30న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన జరగనున్నాయి.

-మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికలు..

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా అక్టోబరు 19న నోటిఫికేషన్, అక్టోబరు 21న ఎన్నికల అధికారి నోటీసు జారీ, నామినేషన్ల స్వీకరణ చేయనున్నారు. అక్టోబరు 23న నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ, అక్టోబరు 24న నామినేషన్ల పరిశీలన చేపడతారు. తిరస్కరించిన నామినేషన్లపై అక్టోబరు 25, 26 తేదీల్లో అప్పీళ్లు స్వీకరించి పరిష్కరిస్తారు. అక్టోబరు 27న నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీగా నిర్ణయించారు. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. నవంబరు 3న పోలింగ్, నవంబరు 5న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన జరుగుతాయి.

-మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు..

గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడత పోలింగ్ నవంబరు 26న, రెండో విడత నవంబరు 29న, మూడో విడత డిసెంబరు 2న జరగనుంది. జిల్లాలో ఏ ప్రాంతాలను ఏ విడతలో చేర్చాలనే అంశాన్ని సంబంధిత అధికారులతో చర్చించి త్వరలో ఖరారు చేస్తామని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల్లో వార్డు సభ్యులు, సర్పంచ్ పదవులకు సంబంధించి రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను కూడా పూర్తి చేయాలని సూచించారు. ప్రత్యక్ష ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం సంబంధిత స్థానిక సంస్థల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించేందుకు ప్రత్యేక షెడ్యూల్ ప్రకారం చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు.

-ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలి...

పంచాయతీరాజ్, పురపాలక శాఖల వరిధిలో ఓటర్ల జాబితాల ఖరారు, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, వాటి ప్రకటన, వివిధ పదవులకు రిజర్వేషన్ల ఖరారు వంటి ముందస్తు ప్రక్రియలను పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీల వార్డులు, సర్పంచ్ పదవులకు సంబంధించిన రిజర్వేషన్లను కూడా ఖరారు చేయాలని సూచించారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పరిషత్, జిల్లా పంచాయతీ అధికారులు, పోలీసు శాఖ అధికారులు ఎన్నికల విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా పోలీసు అధికారి సహా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎన్నికలకు ముందు చేవట్టాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ సమయంలో అనుసరించాల్సిన విధానాలు, ఎన్నికల అనంతరం పూర్తి చేయాల్సిన ప్రక్రియలపై అధికారులు స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ పెట్టెలు, పోలింగ్ సిబ్బంది నియామకం, రవాణా, భద్రత, సున్నితమైన పోలింగ్ కేంద్రాల గుర్తింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎన్నికల విధులు కేటాయించిన ఆర్వోలు, ఈఆర్వోలు, ఏఏఆర్వోలు తదితర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.




ధర్మవరం నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సంరక్షణకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ....

-ధర్మవరం నియోజకవర్గంలో 48 మంది లబ్ధిదారులకు రూ.33.60 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

-సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసిల ద్వారా ఇప్పటివరకు రూ.11.71 కోట్లకు పైగా ఆర్థిక సహాయం

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 14:--

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) కింద ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 48 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.33,60,076 విలువైన చెక్కులను బుధవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు జింక చంద్ర, బీజేపీ రూరల్ అధ్యక్షుడు గొట్లూరు చంద్ర, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి కోటి సుధా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి ఆదేశాల మేరకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న సమయంలో వారికి ఆర్థిక సహాయం అందించడం, వైద్య చికిత్సలకు భరోసా కల్పించడం ప్రజాప్రతినిధిగా మంత్రి తన బాధ్యతగా భావిస్తున్నారని పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF), ఎల్ఓసీ (LOC)ల ద్వారా రూ.11,38,25,181 ఆర్థిక సహాయం అందించగా, తాజాగా పంపిణీ చేసిన రూ.33,60,076తో కలిపి మొత్తం రూ.11,71,85,257 నిధులను ప్రజల వైద్య అవసరాల కోసం అందించినట్లు వారు వెల్లడించారు. అర్హులైన ప్రజలకు వైద్య సహాయం అందేలా మంత్రి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రజోడు లోకేష్, ఆకులేటి వీరనారప్ప, అనిల్, బిల్లే శీన, రమేష్, జూటూరు వెంకటేష్, సోమ్లా నాయక్, వెంకటేశ్వర్లు చౌదరి, మల్లికార్జున, శారద, జగ్గా నాగరత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.



తిరుపతి శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మ వారి ఆలయము నందు దసరా నవరాత్రి ఉత్సవములు

తిరుపతి రూరల్ కదిలించే వార్త 14 అక్టోబర్



తిరుపతిలో సత్యనాయన పురంలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారు సందర్భముగా నాలుగో రోజు అమ్మ వారి అభిషేకము అనంతరము అలంకరించుటకు గాను అమ్మ వారి మూల మూర్తికి చీరను సమర్పించివారు తిరుపతి వాస్తవ్యులు హరితస గోత్రీకులు వెంకటేశ్వర ప్రసాద్ కరణం అర్చకులు మరియు పురోహితులు శ్రీ చౌడేశ్వరీ దేవాలయము శ్రీమతి గొల్లపల్లి పద్మావతమ్మ మరియు సహ కుటుంబ సభ్యులు . అమ్మ వారి ఉత్సవ మూర్తికి చీరను సమర్పించిన వారు తిరుపతి వాస్తవ్యులు అక్షింతల గోత్రీకులు శ్రీ అప్పాజీ, శ్రీమతి గౌరి ప్రవంతి మరియు సహ కుటుంబ సభ్యులు. ఆలయము నందు దసరా నవరాత్రుల సందర్భముగా మొత్తము 10 రోజులు ప్రసాద వితరణ చేయుచున్న వారు తిరుపతి వాస్తవ్యులు విశ్వామిత్ర ఋషి గోత్రీకులు శ్రీ కట్టమంచి ధనుంజయలు, శ్రీమతి శోభారాణి మరియు సహ కుటుంబ సభ్యులు. పై తెలిపిన మూడు కుటుంబముల సభ్యులందరికీ శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మ వారి ఆశీర్వాదములు సదా ఉండవలయునని ఆలయ అర్చకులు మరియు కమిటీ సభ్యుల ద్వారా అమ్మ వారిని వేడుకొనుచున్నాము.

ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల తనిఖీ

-బూరుగుపూడి, కృష్ణవరం గ్రామాల్లో ఏర్పాట్ల పరిశీలన





కిర్లంపూడి,అక్టోబర్ 14 (కదిలించే వార్త):

కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలంలోని బూరుగుపూడి, కృష్ణవరం గ్రామాల్లో రాబోయే ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలను అధికారులు తనిఖీ చేశారు. జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి తిరుపతిరావు, ఎంపీడీవో బి హరికృష్ణ, ఎస్సై జి. సతీష్ కుమార్ ఆయా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లను సమీక్షించారు. అలాగే ఎంపీడీవో హరికృష్ణ బూరుగుపూడి, స్వర్ణ గ్రామంలోని 1, 2 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఏలూరులో 150 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసిన అడ్డాల త్రిమూర్తులు

-దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కనకదుర్గమ్మకు బోనాలు సమర్పించిన మహిళలు

ప్రత్తిపాడు,అక్టోబర్ 14 (కదిలించే వార్త):



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు ఎత్తుకుని అమ్మవారికి సమర్పించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా బోనాలు ఎత్తుకున్న 150 మంది మహిళలకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు అడ్డాల త్రిమూర్తులు చీరలు పంపిణీ చేశారు. పండుగ వేళ మహిళలకు చీరలు అందజేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం అడ్డాల త్రిమూర్తులు మాట్లాడుతూ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి కృపాకటాక్షాలతో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రొంగల సత్యనారాయణ, చుక్కా రాంబాబు, జామి హనుమంత్, జామి శ్రీను, గొంప అచ్చిబాబు, రొంగల మణికంఠ, రంది నాయుడు, భవానీ భక్తులు తదితరులు పాల్గొన్నా

యర్రంపాలెంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ మహోత్సవం

-రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన.. ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

గండేపల్లి అక్టోబర్ 14 (కదిలించే వార్త) :



ఉద్యాన శాఖ, పెద్దాపురం పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా గండేపల్లి మండలం యర్రంపాలెం గ్రామంలో బుధవారం ఆయిల్‌పామ్ తోటల విస్తరణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఉప ప్రధాన మేనేజర్ ఏ.ఎన్. ప్రకాశ్ రైతులకు ఆయిల్‌పామ్ సాగు ప్రాముఖ్యత, సాగు పద్ధతులు, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై అవగాహన కల్పించారు.ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులు మెరుగైన ఆదాయం పొందేందుకు ప్రభుత్వం వివిధ రాయితీలు అందిస్తోందని వివరించారు. ఆయిల్‌పామ్ మొక్కల పెంపకానికి హెక్టారుకు రూ.29,000, ఎరువుల కోసం హెక్టారుకు రూ.5,250, అంతర పంటల సాగుకు హెక్టారుకు రూ.5,250 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఐదు ఎకరాలకు పైబడిన భూమి కలిగిన రైతులకు బోరుబావి ఏర్పాటుకు రూ.50,000 రాయితీ అందిస్తున్నట్లు వివరించారు.అలాగే బిందు సేద్యం పరికరాల ఏర్పాటుకు ఐదు ఎకరాల్లోవు భూమి ఉన్న రైతులకు 90 శాతం, ఐదు నుంచి వది ఎకరాల మధ్య భూమి ఉన్న రైతులకు 70 శాతం, పది ఎకరాలకు పైగా భూమి ఉన్న రైతులకు 50 శాతం రాయితీ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచాలని సూచించారు. గెలల కోత సమయంలో పాటించాల్సిన నాణ్యతా ప్రమాణాలు, సరైన సాగు పద్ధతుల గురించి కూడా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఉప నిర్వాహకుడు వై. శ్రీను, క్షేత్ర అధికారి టి.వి.ఎన్. మణీంద్ర, క్లస్టర్ ఇన్‌చార్జి వి. బాలాజీ, గ్రామ వ్యవసాయ సహాయకుడు జాన్ క్రిస్టోఫర్, పతంజలి సంస్థ క్షేత్ర సిబ్బంది, ఆయిల్‌పామ్ రైతులు పాల్గొన్నారు.

రీసర్వే పనులను వేగవంతం చేయాలి

-జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 14:

రీసర్వే పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం తాడిపత్రి మండలం ఎర్రగంటపల్లి మరియు బొందలదిన్నె గ్రామాల్లో జాయింట్ కలెక్టర్ పర్యటించారు. ముందుగా ఎర్రగంటపల్లి గ్రామంలో రీసర్వే కింద గ్రౌండ్ ట్రూథింగ్ పనులను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రౌండ్ ట్రూథింగ్ పనులను వేగంగా చేపట్టాలని, ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, అందులో రీసర్వే పనుల పురోగతి గురించి వివరాలు తెప్పించుకుని పలు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం బొందలదిన్నె గ్రామంలో పెట్రోల్ బంకు ఎన్.ఓ.సికి సంబంధించి తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వే ఎడి కనకప్రసాద్, తాడిపత్రి తహశీల్దార్ కిషోర్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

విడుదల.. మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు

-తొలి దశ నవంబర్ 26న పోలింగ్
-మూడో దశ డిసెంబర్ 2న ఎన్నికలు
-మున్సిపల్ ఎన్నికలు ఈ నెల 28న
-మున్సిపల్ ఫలితాలు ఈ నెల 30న
-ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నవంబర్ 3న



కదిలించే వార్త, అక్టోబర్ 14 :

ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎన్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా బుధవారం విజయవాడలో ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమల్లోకి వచ్చింది. తొలి విడతలో భాగంగా 100 పట్టణ స్థానిక సంస్థలకు (ఖాదీ) ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీలు ఉన్నాయి. ఈ నెల 16 నుంచి 18 వరకు నామినేషన్లు స్వీకరించనుండగా, 19న పరిశీలన, 21న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అక్టోబర్ 28న పోలింగ్ నిర్వహించి, 30న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు. రెండో విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 3న పోలింగ్, 5న ఫలితాలు వెల్లడిస్తారు. ఇక మూడో విడతలో గ్రామ పంచాయతీలకు మూడు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తారు. నవంబర్ 26, 29, డిసెంబర్ 2 తేదీల్లో పోలింగ్, లెక్కింపు ప్రక్రియ పూర్తి చేస్తారు. రిజర్వేషన్లపై న్యాయపరమైన చిక్కుముడులు వీడి, ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేయడంతో ఎన్నికల ప్రక్రియకు మార్గం సుగమమైంది. ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా పంచుకోండి.

ప్రజాబలంపై కాదు.. పోలీసు బలంపై ఆధారపడ్డారు: కన్నబాబు

-స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వం పోలీసులను వాడుకుంటోందని కన్నబాబు ఆరోపణ
-కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా అభ్యర్థులను అడ్డుకుంటున్నారని విమర్శ
-వైసీపీ కార్యకర్తలపై పాత కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపాటు

కదిలించే వార్త, అక్టోబర్ 14 :



ఆంధ్రప్రదేశ్‌లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజాబలంపై కాకుండా పోలీసుల శక్తిపై ఆధారపడిందని వైసీపీ ఆరోపించింది. వైసీపీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకునేందుకు అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆ పార్టీ నేతలు ఆరోపించారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి కురసాల కన్నబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "ప్రజాబలం లేకే చంద్రబాబు ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. వైసీపీ తరఫున పోటీ చేయాలనుకుంటున్న వారిని బెదిరిస్తున్నారు. పాత కేసులు తిరగదోడి, బైండోవర్ల పేరుతో ఉదయం నుంచి రాత్రి వరకు పోలీస్ స్టేషన్లలో కూర్చోబెట్టి వేధిస్తున్నారు. కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలో కావాలనే జాప్యం చేస్తున్నారు" అని ఆరోపించారు. క్వాంటం కంప్యూటింగ్ గురించి మాట్లాడే ప్రభుత్వం, క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ఒక యాప్‌ను సరిగా నడపలేకపోతోందా అని ఆయన ప్రశ్నించారు. 24 గంటల్లో మాన్యువల్‌గా సర్టిఫికెట్లు అందించాలని డిమాండ్ చేశారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను పూర్తిగా వెబ్‌కాస్టింగ్ చేయాలని, సున్నితమైన ప్రాంతాల్లో కేంద్ర బలగాలను మోహరించాలని కన్నబాబు డిమాండ్ చేశారు. వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల కేటాయింపులోనూ అవకతవకలు జరిగాయని, ఇవి ప్రజల సౌలభ్యం కోసం కాకుండా అధికార పార్టీకి అనుకూలంగా జరిగాయని ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా, జగన్ నాయకత్వంలో ప్రతి వార్డులోనూ పోటీ చేసి గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

జగన్ అక్రమాస్తుల కేసులపై కీలక పరిణామం.. ఇక రోజువారీ విచారణ

-జగన్ ఈడీ కేసులపైనా ఇక రోజువారీ విచారణ
-విచారణ వేగవంతం చేయాలని సీబీఐ కోర్టు నిర్ణయం
-జగన్‌తో పాటు 70 మంది నిందితుల వ్యక్తిగత విచారణ
-పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 9 ఈడీ ఛార్జిషీట్లు

కదిలించే వార్త, అక్టోబర్ 14 :




మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించిన అక్రమాస్తుల కేసుల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయనపై ఉన్న సీబీఐ కేసులతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసులను కూడా రోజువారీగా విచారించాలని సీబీఐ కోర్టు నిర్ణయించింది. ఈ నిర్ణయంతో పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ వేగవంతం కానుంది. ఈ కేసుల్లో జగన్‌తో పాటు మరో 70 మంది నిందితులను వ్యక్తిగతంగా విచారించాలని న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది. జగన్‌పై దాదాపు దశాబ్దకాలంగా 9 ఈడీ ఛార్జిషీట్లు న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్నాయి. వీటిపై విచారణను వేగవంతం చేయాలని కోరుతూ ఈడీ అధికారులు ఇప్పటికే తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. సీబీఐ కోర్టులో నిందితులు దాఖలు చేసుకున్న డిశ్చార్జ్ పిటిషన్లపై తీర్పులు రాకపోవడంతో కేసుల విచారణ ముందుకు సాగడం లేదని ఈడీ తన పిటిషన్‌లో పేర్కొంది. ఈడీతో పాటు మాజీ మంత్రి హరిరామజోగయ్య, మరికొందరు కూడా విచారణను వేగవంతం చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో సీబీఐ కోర్టు తీసుకున్న తాజా నిర్ణయంతో జగన్‌పై ఉన్న కేసుల విచారణ ఇకపై వేగంగా ముందుకు సాగే అవకాశం కనిపిస్తోంది.

ఏపీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం.. మాజీ ఐఏఎస్ అధికారి రజత్ భార్గవకు ఈడీ నోటీసులు

-విచారణకు హాజరు కావాలని రజత్ భార్గవకు ఈడీ ఆదేశం
-వైసీపీ ప్రభుత్వంలో ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు
-మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు ముమ్మరం చేసిన ఈడీ

కదిలించే వార్త, అక్టోబర్ 14 :



ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో విచారణ మరింత వేగవంతమైంది. ఈ కేసులో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రజత్ భార్గవకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం) కింద నమోదైన కేసులో భాగంగా, హైదరాబాద్‌లోని తమ ప్రాంతీయ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రజత్ భార్గవ ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో రూపొందించిన నూతన మద్యం విధానం, మద్యం బ్రాండ్ల ఆమోదం, కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై ఈడీ ప్రధానంగా దృష్టి సారించింది. ఈ వ్యవహారంలో భారీగా నగదు చేతులు మారిందనే ఆరోపణల నేపథ్యంలో ఈడీ మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఐడీకి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) రజత్ భార్గవను పలుమార్లు విచారించి, ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. సిట్ విచారణలో భాగంగా, నాటి ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) నుంచి వచ్చిన ఒత్తిళ్ల మేరకే మద్యం విధానంలో అక్రమాలు జరిగాయని, బేస్ ధరల పెంపును తాను వ్యతిరేకించినా పట్టించుకోలేదని భార్గవ వాంగ్మూలం ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. సిట్ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ల ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ, ఇప్పుడు ఆర్థిక లావాదేవీల మూలాలను శోధిస్తోంది. భార్గవను ప్రశ్నించడం ద్వారా ఈ కుంభకోణంలో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని దర్యాప్తు వర్గాలు భావిస్తున్నాయి. ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా పంచుకోండి.

శ్రీ రామావతార అలంకరణలో శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహా స్వామి















కదిరి పట్టణం, కదిలించే వార్త, అక్టోబర్ 14 :

ప్రహ్లాద సమేత స్వయంభూగా వేలశి యున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము కదిరి పట్టణము – 515591, శ్రీ సత్యసాయి జిల్లా ఆంధ్రప్రదేశ్ ఫోన్ నెం : 08494 – 221066, 221366 email: endow-eokadiri@gov.in, ac_eo_kadiri@yahoo.co.in Web Site www.aptemples.ap.gov.in శ్రీవారి దశరా శరన్నవరాత్రి ఉత్సవములు –2026 శ్రీ రామావతార అలంకరణ శ్రీవారి ఆలయములో 11.10.2026 నుండి 20.10.2026 వరకు దశరా శరన్నవరాత్రి ఆలంకార మహోత్సవములు జరుగును. దశరా శరన్నవరాత్రి ఉత్సవములలో భాగంగా 4 రోజు నేడు 14.10.2026 వతేదిన స్వామి వారు శ్రీ రామావతార అలంకరణలిలో భక్తులకు దర్శనము ఇస్తున్నా ఖాద్రీ నృసింహు స్వామి వారు Follow For Official more info like & follow :- https://www.instagram.com/slns_temple_kadiri/ https://www.facebook.com/LakshmiNarasimhaSwamyKadiri PageleTుY-ఖాద్రీ–లక్ష్మీనరసింహ–స్వామి–వారి–దేవస్థానము–కదిరి–పట్టణము– https://www.facebook.com/profile.php?idR100089703767794 Donations/ Sevas / Darshanam / the Below link for Official Govt Website https://www.aptemples.ap.gov.in/en-in/home search temple and type kadiri then display in Devasthanam Name...

ఏ ఒక్క స్థానమూ ఖాళీగా ఉండకూడదు: వైసీపీ కీలక వ్యూహం

-క్షేత్రస్థాయిలోనే ఉండాలని పార్టీ పరిశీలకులకు సజ్జల రామకృష్ణారెడ్డి ఆదేశం
-నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు అభ్యర్థులకు అండగా ఉండాలని సూచన
-అభ్యర్థులపై ఉన్న కేసుల వివరాలు సులభంగా పొందేలా చూడాలని ఈసీకి వినతి

కదిలించే వార్త, అక్టోబర్ 14 :

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేయడంతో, ప్రధాన ప్రతిపక్షం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) ఎన్నికల కార్యాచరణను ముమ్మరం చేసింది. పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్రంలోని ఏ ఒక్క స్థానిక సంస్థ స్థానాన్ని కూడా వదలకుండా అభ్యర్థులను నిలబెట్టాలని పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలకులు, సమన్వయ బృందాలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ అత్యంత వేగంగా సాగనున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక, ధ్రువపత్రాల సేకరణ, నామినేషన్లు, ప్రచారం వంటి కార్యకలాపాలన్నీ ఏకకాలంలో పూర్తి చేయాలని సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు పరిశీలకులు క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉండి అభ్యర్థులకు మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు. అభ్యర్థులు తమ కుల ధ్రువీకరణ, నిరభ్యంతర పత్రాలను తక్షణమే సిద్ధం చేసుకోవాలని కోరారు. నామినేషన్ల దాఖలు సమయంలో ఏవైనా ఆటంకాలు ఎదురైతే వాటిని వీడియో సాక్ష్యాలతో సహా నమోదు చేయాలని స్పష్టం చేశారు. మరోవైపు, వైసీపీ ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఒక వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా తమ పార్టీ నాయకులు, అభ్యర్థులపై వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల పూర్తి వివరాలు (కేసు నంబర్లు, స్టేషన్ల పేర్లు) తెలియక నామినేషన్ల సమయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల, ఆధార్ నంబర్ ఆధారంగా అభ్యర్థులపై ఉన్న కేసుల జాబితాను లేదా కేసులు లేవనే ధ్రువీకరణను 24 గంటల్లోగా స్థానిక పోలీస్ స్టేషన్ల ద్వారా అందించేలా చర్యలు తీసుకోవాలని ఈసీని కోరారు. క్షేత్రస్థాయి బృందాల నుంచి పార్టీ కేంద్ర కార్యాలయం వరకు రోజువారీ నివేదికలు పంపేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు సజ్జల వెల్లడించారు.



బెజవాడ దుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

-విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
-నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు
-గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికిన ప్రముఖులు
-ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్న రాష్ట్రపతి
-దర్శనం కోసం వేచి ఉన్న భక్తులను ఆప్యాయంగా పలకరించిన ముర్ము

కదిలించే వార్త, అక్టోబర్ 14 :

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న వేళ ఆమె అమ్మవారి సన్నిధికి విచ్చేసి ఈ పర్యటన కోసం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు కమలేశ్ పాశ్వాన్, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, ఎంపీ వల్లభనేని బాలశౌరి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం ఇంద్రకీలాద్రికి చేరుకున్న రాష్ట్రపతికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాష్ట్ర హోంమంత్రి అనిత, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, ఆలయ చైర్మన్ రాధాకృష్ణ, ఈవో షీనా నాయక్ ఆమెను ఆలయంలోకి ఆహ్వానించారు. గర్భాలయంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం, వేద పండితులు రాష్ట్రపతికి వేదాశీర్వచనాలు అందించారు. ఆలయ అధికారులు ఆమెకు పట్టువస్త్రాలు, అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులను రాష్ట్రపతి ఆప్యాయంగా పలకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ ఆమె ముందుకు సాగారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.



జనసేనలో చేరిన వంగవీటి రాధా.. విజయవాడ మేయర్ రేసులో ఉంటారా?

-కండువా కప్పి ఆహ్వానించిన పవన్ కల్యాణ్
-విజయవాడ మేయర్ రేసులో రాధా పేరు
-జనసేనలో చేరిన తిరుపతికి చెందిన ప్రణీత్ ప్రమోద్
-విజయవాడలో 35 డివిజన్లు జనసేన కోరుతున్నట్లు సమాచారం
-కూటమి సీట్ల సర్దుబాటుపై కొనసాగుతున్న చర్చలు

కదిలించే వార్త, అక్టోబర్ 14 :




మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ జనసేన పార్టీలో చేరారు. బుధవారం అమరావతిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తిరుపతికి చెందిన ప్రణీత్ ప్రమోద్ కూడా జనసేనలో చేరారు. ఈ పరిణామంతో విజయవాడ మేయర్ అభ్యర్థిగా రాధాకృష్ణ పేరు తెరపైకి వచ్చింది. విజయవాడ మేయర్ పదవికి రాధాకృష్ణ పోటీ చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే, మేయర్ సీటును కూటమిలో జనసేనకు కేటాయిస్తారా? అన్నది ఇంకా స్పష్టం కాలేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి రాధాకృష్ణ కృషి చేశారు. వైసీపీ నుంచి బయటకు వచ్చిన తర్వాత టీడీపీతో కలిసి పనిచేస్తూ వచ్చారు. ఇప్పుడు జనసేనలో చేరడంతో ఆయన రాజకీయ భవిష్యత్తుపై ఆసక్తి నెలకొంది. మరోవైపు, స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ప్రకటించారు. మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, జడ్పీ చైర్మన్ల పదవులకు రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ప్రభుత్వం ఇప్పటికే గెజిట్‌లు విడుదల చేసింది. ఈ తరుణంలో రాధా చేరికకు ప్రాధాన్యం ఏర్పడింది. స్థానిక ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై కూటమి నేతలు చర్చలు జరుపుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో జనసేన నేతలు నాదెండ్ల మనోహర్, లింగమనేని రమేశ్, హరిప్రసాద్ సమావేశమయ్యారు. విజయవాడలోని 86 డివిజన్లలో 35 స్థానాలు తమకు కేటాయించాలని జనసేన కోరుతున్నట్లు సమాచారం. అయితే, 15 స్థానాలు ఇచ్చేందుకు టీడీపీ సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సీట్ల వంపకాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.

విజయనగరం జడ్పీ రేసులో బొత్స సత్యనారాయణ కూతురు అనూష?

-టీడీపీలోకి వెళ్లిన మేనల్లుడు చిన్న శ్రీనుకు చెక్ పెట్టే వ్యూహం
-బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో మారిన సమీకరణాలు
-చిన్న శ్రీను కూడా తన కుమార్తెను బరిలోకి దించనున్నట్లు ప్రచారం

కదిలించే వార్త, అక్టోబర్ 14 :

ఆంధ్రప్రదేశ్‌లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో విజయనగరం జిల్లా రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ముఖ్యంగా జెడ్పీ చైర్‌పర్సన్ పీఠం కోసం వైసీపీ కొత్త వ్యూహానికి పదును పెడుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే వైసీపీని వీడి టీడీపీలో చేరిన తన మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)కి రాజకీయంగా చెక్ పెట్టేందుకు, సీనియర్ నేత బొత్స సత్యనారాయణ తన కుమార్తె బొత్స అనూషను రంగంలోకి దించాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. విజయనగరం జెడ్పీ చైర్‌పర్సన్ పదవిని ఈసారి బీసీ (మహిళ)కు రిజర్వ్ చేశారు. ఇదే ఇప్పుడు రాజకీయ సమీకరణాలకు కేంద్ర బిందువుగా మారింది. గతంలో వైసీపీ తరఫున జెడ్పీ చైర్మన్‌గా ఉన్న చిన్న శ్రీను, ఇప్పుడు టీడీపీ కూటమి తరఫున తన కుమార్తె సిరి సహస్రను బరిలోకి దించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చిన్న శ్రీను దూకుడుకు కళ్లెం వేయాలంటే, బొత్స కుటుంబం నుంచే బలమైన అభ్యర్థిని నిలబెట్టాలని వైసీపీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా వృత్తిరీత్యా డాక్టర్ అయిన బొత్స అనూషను చైర్‌పర్సన్ అభ్యర్థిగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం బొత్స అనూష భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఒకవేళ పార్టీ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇస్తే, ఆమె విజయనగరం జెడ్పీ చైర్‌పర్సన్ బరిలో నిలవడం ఖాయమని చెబుతున్నారు. ఇదే జరిగితే విజయనగరం జెడ్పీ ఎన్నికల పోరు, బొత్స కుటుంబ సభ్యుల మధ్య ప్రత్యక్ష పోరుగా మారి రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించడం ఖాయం.



మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.. ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోవాలి







-మాదకద్రవ్యాల వినియోగంతో జీవితాలు నాశనం..
యువత అప్రమత్తంగా ఉండాలి
-శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం
-మత్తు పదార్థాలకు ఆకర్షితులు కావద్దు.. లక్ష్యసాధన దిశగా అడుగులు వేయండి: ప్రొహిబిషన్ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 14 :

అనంతపురం: జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేఏఏపీ) ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఏఏపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర యాదవ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఎన్.వి.ఆర్. జ్యోతికుమార్, ప్రొహిబిషన్ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్, అనంతపురం జిల్లా ప్రొహిబిషన్ అధికారి రామ్మోహన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ నాయకుడు జైపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల మాయలో పడితే భవిష్యత్తు అంధకారమే!

-ఈ సందర్భంగా ప్రొహిబిషన్ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్ మాట్లాడుతూ..

విద్యార్థి దశ జీవితంలో ఎంతో కీలకమైందని, ఈ సమయంలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం మొదట సరదాగా ప్రారంభమైనప్పటికీ, క్రమంగా వ్యసనంగా మారి జీవితాలను నాశనం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల చదువుపై ఏకాగ్రత తగ్గడంతోపాటు శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించారు. స్నేహితుల ఒత్తిడికి లోనై మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి లక్ష్యాలను నిర్దేశించుకోవాలని విద్యార్థులకు సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులు తమ చుట్టూ ఎవరైనా మత్తు పదార్థాల బారిన పడుతున్నట్లు గుర్తిస్తే, వారికి తగిన అవగాహన కల్పించడంతోపాటు అవసరమైన సహాయం అందేలా చూడాలని సూచించారు. యువత ఆరోగ్యంగా, క్రమశిక్షణతో జీవిస్తూ విద్య, క్రీడలు, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని తెలిపారు.

-మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

విద్యార్థులకు పాఠ్యాంశాలతోపాటు సామాజిక బాధ్యత, ఆరోగ్య పరిరక్షణ, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు అభిప్రాయపడ్డారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటేనే వ్యక్తిగత అభివృద్ధితోపాటు దేశాభివృద్ధికి దోహదపడగలరని పేర్కొన్నారు. విద్యాసంస్థల్లో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించవచ్చని తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. జేఏఏపీ ప్రతినిధులు, బీజేపీ నాయకులు హాజరు ఈ కార్యక్రమంలో



జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేఏఏపీ) అనంతపురం జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర యాదవ్, జిల్లా కోశాధికారి రాజన్న, శ్రీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షుడు దొడ్డప్ప, బీజేపీ పొలిటికల్ ప్రోగ్రామ్ అండ్ పబ్లిక్ మీటింగ్ జిల్లా కన్వీనర్ మేఘనాథ్, సింగనమల మార్కెట్ డైరెక్టర్, బీజేపీ నాయకుడు మిట్ట రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 15వ తేదీన కూడా పెన్షన్ ఉ జీపీఎఫ్ అదాలత్..

-జిల్లా ట్రెజరీ శాఖ డిడి రమణయ్య..

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 14 :

ఆంధ్రప్రదేశ్, ప్రధాన అకౌంటెంట్ జనరల్ (అకౌంట్స్ ఉ ఎంటైటిల్మెంట్స్) కార్యాలయం వారు ఈనెల 15వ తేదీన కూడా అనంతపురంలోని కలెక్టరేట్ కార్యాలయంలోని రెవెన్యూ భవన్‌లో పెన్షన్ ఉ జీపీఎఫ్ అదాలత్‌ను నిర్వహిస్తున్నారని, పెన్షన్ అండ్ జీపీఎఫ్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ట్రెజరీ శాఖ డిడి రమణయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14న RBPS (Retirement Benefits Processing System) మరియు పెన్షన్ కేసులను GPF కేస్‌లలో ఆన్‌లైన్‌లో పెట్టడంపై ణణూలందరికీ వర్క్‌షాప్ ఏర్పాటు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈనెల 15న గురువారం కూడా పెన్షన్ ఉ జీపీఎఫ్ అదాలత్‌లో భాగంగా పెన్షనర్లకు సంబంధించిన అంశాలపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. – పెన్షన్, జీపీఎఫ్, పదవీ విరమణ సేవలకు సంబంధించిన ఇతర అంశాలలో తక్షణ మార్గదర్శకత్వం, ఫిర్యాదుల పరిష్కారం, మద్దతును అందించడం ద్వారా పెన్షన్, జీపీఎఫ్ సేవల అందజేతను సరళతరం చేయడమే ఈ పౌర-కేంద్రీకృత కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని వివరించారు. ప్రభుత్వ శాఖలతో మెరుగైన సమన్వయం, డిజిటల్ గవర్నెన్స్ కార్యక్రమాల ద్వారా పదవీ విరమణ ప్రయోజనాలను సకాలంలో ప్రాసెసింగ్ ను కూడా ఈ అదాలత్ ప్రోత్సహిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ తో పాటు సీనియర్ అధికారులు పెన్షనర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ ఆఫీసర్లు (డీడీవోలు), పెన్షన్ శాంక్షనింగ్ అథారిటీలు (పీఎస్ఏలు) తో నేరుగా మాట్లాడి పెన్షన్, జీపీఎఫ్ కు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతపురం, శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లాలకు సంబంధించి ఈ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత జిల్లాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, డీడీవోలు, పీఎస్ఏలు ఈ కార్యక్రమంలో పాల్గొని వేగవంతమైన, పారదర్శకమైన, ఇబ్బందులు లేని పదవీ విరమణ సేవలను పొందాలని విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి పనులకు బ్రేక్ పడనివ్వం..ఎమ్మెల్యే దగ్గుపాటి

-12ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ఒకేసారి ఒకే చోట భూమి
-పీటీసీ గ్రౌండ్ వద్ద రూ.6.30కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం
-కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, అధికారులు, టీడీపీ నేతలు
-22ఏళ్ల నాటి రోడ్డుకు మోక్షం.. మరింత వేగంగా పని చేస్తామన్న దగ్గుపాటి



అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 14 :

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు బ్రేక్ పడనివ్వమని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. 12ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఒకేసారి, ఒకే చోట భూమి పూజ చేశారు. బుధవారం ఉదయం నగరంలోని పీటీసీ వద్ద 6.30కోట్ల రూపాయల పనులకు ఆయన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవితో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ తోపాటు వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. పనుల ప్రారంభం అనంతరం..ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ నగరంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. ఏ కారణం చేత కూడా వీటికి ఆటంకం కల్గించే పరిస్థితి లేకుండా చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నగరంలో ఎన్నో ఏళ్ల నాటి సమస్యలకు పరిష్కారం చూపించామన్నారు. పీటీసీ మైదానం వద్ద రోడ్డు సుమారు 22ఏళ్ల క్రితం వేశారని.. ఇప్పుడు అలాంటి చోట రాంనగర్ ఫ్లైఓవర్ వరకు నూతన రోడ్డు వేస్తున్నట్లు చెప్పారు. ఇదే కాకుండా చాలా ప్రాంతాల్లో ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపించామన్నారు. రెండేళ్లలోనే 1300కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. 300కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు ఇతర మౌళిక వసతులు కల్పించామన్నారు. ఏడు కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ సాయం చేశామన్నారు. అలాగే నగరానికి పెద్ద సమస్యగా ఉన్న డంపింగ్ యార్డ్ లో 3లక్షల టన్నుల చెత్తను తొలగిస్తున్నామన్నారు. ఇప్పటికే 75శాతం పనులు పూర్తయ్యాయని.. మరో రెండు నెలల్లో చెత్తను పూర్తిగా తొలగిస్తామన్నారు. ఆ తర్వాత ఇక్కడ 17కోట్లతో ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. మిగిలిన స్థలంలో అందమైన పార్కు ఉండేలా చూస్తామన్నారు. నియోజకవర్గంలో ఒక ప్రణాళిక బద్ధంగా పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్







-ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేష్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 14 :

ఈరోజు అనంతపురం ప్రెస్ క్లబ్ నందు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేష్ మాట్లాడుతూ మన దేశం ప్రజల తీర్పుతోనే పరిపాలించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ప్రతి పౌరునికి భారతదేశంలో ఉండబడిన వ్యక్తి 18 సంవత్సరాల నిండిన మనిషికి ఓటు హక్కు అనే ఆయుధాన్ని ప్రసాదించిన భగవంతుడు బిఆర్ అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని విస్మరించిన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ కుల సంఘాల నాయకులు పాల్గొనడం జరిగినది

లింగ వివక్షత గర్భం నుండే నిర్మూలించాలి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 14 :

కడుపులో ఉన్న బిడ్డ లింగాన్ని గుర్తించి ఆడ కూతురు అయితే అబార్షన్ పేరుతో చంపేయడం అరికట్టాలని సబ్ డివిజన్ లింగ నిర్ధారణ నిషేధ కమిటీ తీర్మానించింది, బుధవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో అనంతపురం డివిజన్ లింగ నిర్ధారణ నిషేధ కమిటీ సమావేశం ఆర్డిఓ ప్రేమంత కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పాల్గొని లింగ నిర్ధారణకు సహకరిస్తున్న స్కానింగ్ సెంటర్లను గుర్తించి లింగనిర్ధన్ నిషేధ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఆడ కూతురు ప్రాముఖ్యతను తెలియజేసినందుకు విస్తృతమైన అవగాహన సదస్సులు కిశోర బాలికలకు నిర్వహించాలని కోరింది. కొత్త స్కానింగ్ సెంటర్లకు అనుమతులు మంజూరు చేసింది. ఈ కమిటీ సమావేశంలో టీకాల అధికారి ప్రసన్న భారతి, శిశు వైద్య నిపుణులు రవికుమార్, శ్రీ వైద్య నివుణులు డాక్టర్ నిసార్ బేగం, పెథాలజిస్ట్ భవాని, సునీత సబ్ ఇన్స్పెక్టర్ త్రీలోకనాథ్, ఆర్డిటి హెల్త్ డైరెక్టర్ దుర్గేష్, హెడ్స్ సంస్థ ప్రతినిధి టి. శ్రావ్య, రెడ్స్ వ్యవస్థాపకులు భానుజా, రేడియాలజిస్ట్ చల్లా రాజేందర్ నాయుడు,





సిడిపిఓ లలిత, డిప్యూటీ ఆరోగ్య విద్యాధికారి వేణుగోపాల్, డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్యాలయ సహాయకుడు శ్రీకాంత్ రెడ్డి, లీగల్ అడ్వైజర్లు సంధ్యారాణి, ఆషారాణి , తదితరులు పాల్గొన్నారు

ఎన్నికల వేళ పకడ్బంది భద్రతా ఏర్పాట్లు చేయాలి





-జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ IPS
-కళ్యాణదుర్గం డీఎస్పీ ఆఫీస్ లో స్థానిక పోలీసు అధికారులతో పలు అంశాలపై సమీక్ష
-ఆర్డీఓ, మున్సిపల్ కమీషనర్ లతో కలసి స్ట్రాంగు రూంలు, కౌంటింగు కేంద్రాలు పరిశీలన

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 14 :

ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతిభద్రతల పరిరక్షణ పకడ్బందీగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS స్పష్టం చేశారు. బుధవారం కళ్యాణదుర్గం డీఎస్పీ కార్యాలయంలో స్థానిక పోలీసు అధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల వేళ తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, రూట్ మొబైల్స్ నిఘా, సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించడంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్లపై నిరంతరం నిఘా ఉంచడమే కాకుండా కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

-స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

సమీక్ష... అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు మరియు ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) కేంద్రాలను ఎస్పీ పరిశీలించారు. కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల నిఘా, రాకపోకల దారులు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై అధికారులతో చర్చించి తగిన సూచనలు చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, డీఎస్పీ టి. దైవప్రసాద్, మున్సిపల్ కమిషనర్ మంజుల, అర్బన్ సీఐ హరినాథ్, రూరల్ సీఐ గంగాధర్ పలువురు ఎస్సైలు పాల్గొన్నారు.

సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిద్దాం

-జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS
-రాయదుర్గంలో అర్బన్, రూరల్ సర్కిల్ అధికారులతో సమీక్ష... స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలనలి
-రెవెన్యూ, మున్సిపల్ , తదితర అధికారులతో సమావేశం... పారదర్శక ఎన్నికల నిర్వహణపై చర్చ, సూచనలు





అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 14 :

త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను రాయదుర్గం ప్రాంతంలో అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు ప్రతి శాఖాధికారీ సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS పిలుపునిచ్చారు. బుధవారం రాయదుర్గం అర్బన్ మరియు రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్లలో ఆయన సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో కళ్యాణదుర్గం డీఎస్పీ టి.దైవ ప్రసాద్, సి.ఐ దేవానంద్, మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, తహశీల్దార్ సూర్యప్రతాప్, ఇన్ఛార్జి ఎం.పి.డి.ఓ మహేష్ మరియు ఇతర అధికారులతో ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లపై చర్చించారు.

-అధికారుల సమీక్ష మరియు కీలక ఆదేశాలు

అంతర్శాఖల సమన్వయం కీలకం : పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖలు నిరంతరం సమాచారాన్ని పంచుకుంటూ ఎన్నికలను విజయవంతం చేయాలి. సెన్సిటివ్ , హైపర్ సెన్సిటివ్ ప్రాంతాలు, రూట్లు, తదితర అంశాలపై చర్చించారు. శాంతిభద్రతలు – కఠిన చర్యలు : గొడవలకు దిగే అవకాశం ఉన్న వ్యక్తులు, రౌడీ షీటర్లపై ముందస్తుగా బైండోవర్ కేసులు నమోదు చేయాలి. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదు. ??లిస్ట్రాంగ్ రూమ్‌ల భద్రత పరిశీలనలి : మోడల్ జూనియర్ కాలేజీలోని ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటును ఎస్పీ స్వయంగా పరిశీలించారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710